
08771

'విమర్జన్సీ' రాక్షసపాదం

కాలరాచిన కళాభారతి



894.8276
S.67

కటకటాల వెనక 'స్నేహ'

కన్నీటి గాథలు (డైరీ) ఇంకా...

C_1

BLANK PAGE

మానవ హక్కులు అంటే...

"మంచివైనా, చెడ్డవైనా చట్టాలను జవదాటకూడదన్న భావనే సరికొత్త ఉచ్చు. ఇలాంటి ధోరణి గతంలో లేదు. తమకు నచ్చని చట్టాలను ప్రజలు గౌరవించ లేదు, అవసరమైతే ఉల్లంఘించి బాధలు పడడానికి కూడా సిద్ధపడ్డారు మన మనస్సుకు బద్ధ వ్యతిరేకమైన చట్టాలను శిరసావహించడం మన ఉసికికే విరుద్ధం. అలా ప్రతీదాన్ని శిరసావహించి పడి ఉండమని చెప్పే బోధలు ధర్మవిరుద్ధం, బానిసత్వం"

—మహాత్మాగాంధీ
("హింద్ స్వరాజ్")



II

[అడిగినంతనే సమాచారం అందచేసి సహకరించిన కర్ణాటక 'హ్యూమన్ రైట్స్ కమిటీ'కి కృతజ్ఞతతో, "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" "సండే"పత్రికల సౌజన్యంతో — సం।]

"SNEHALATHA REDDY"

Edited by

A. B. K.

(With the courtesy of the Human Rights Committee, Karnataka, "Indian Express" & "Sunday" — Ed.)

స్నేహలతా రెడ్డి

(కటకటాల వెనక కన్నీటి గాథ - 'స్నేహ' డైరీ)

సంకలనం

ఎ. బి. కె.

వసుధ ప్రచురణలు

391/3 ఆర్. టి. సంజీవరెడ్డినగర్

హైదరాబాదు - 500 038

IV

వసుధ ప్రచురణ–1

ప్రథమ ముద్రణ

జూలై 1977

ముఖ చిత్రం : రవిబాబు

వెల : **2-00**

ముద్రణ : రిలయన్స్ ప్రింటర్స్

మాసాబ్‌టాంక్, హైద్రాబాద్

మానవ హక్కులు అంటే...

"స్వేచ్ఛకూ, న్యాయానికీ శాంతికీ పునాది మానవ కుటుంబంలోని సభ్యుల హుందానూ, వారి అవిభాజ్యమైన సమానమైన హక్కులను గౌరవించడం. మానవ హక్కులను అగౌరవపరచడం వాటిని ద్వేషించడంవల్లనే చరిత్రలో ఆటవిక చర్యలకు అవకాశం చిక్కింది. ఈ చర్యలు మానవాళి చైతన్యాన్నే దెబ్బతీసింది.. మానవులకు భావ ప్రకటనా స్వేచ్ఛ, విశ్వాస స్వేచ్ఛ భీతావహస్థితి నుంచి బయటపడగల స్వేచ్ఛ అని వార్యం... ప్రతి వారికీ జీవించే హక్కు, స్వేచ్ఛగా ఉండే హక్కు, భద్రత హక్కూ ఉంది ... ఎవరినీ చిత్రహింసకుగాని, అమానుషానికిగానీ గురిచేయరాదు, అమానుషంగా ప్రవర్తించరాదు, శిక్షించరాదు...రాజ్యాంగం లేదా చట్టం ఆమోదించిన ప్రాథమిక హక్కులను హరించివేసే ప్రభుత్వాల చర్యలను ప్రశ్నించే హక్కు, నేషనల్ ట్రిబ్యునల్స్‌ద్వారా న్యాయం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఏ వ్యక్తినీ నిరంకుశంగా అరెస్టు చేయరాదు, డిటైన్ చేయరాదు, ప్రవాసం పంపించరాదు..."

[ఇండియాతోసహా అన్ని దేశాలూ ఆమోదించి సంతకాలుచేసి ఐక్యరాజ్యసమితి ఆమోదం పొందిన "విశ్వమానవ హక్కుల ప్రకటన పత్రం" ప్రియాంబుల్, ఆర్టికల్స్ 3, 5, 8, 9]

LIBRARY

కళాకారిణి పూర్వరంగం

"ముదితల్ నేర్వగరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్" అన్నారు మన చిలకమర్తి. ఈ మాటలను ఆచరణలో అక్షరాలా రుజువు చేసిన సుప్రసిద్ధ కన్నడ విదుషీమణి, నటీమణి, తెలుగువారి కోడలు శ్రీమతి స్నేహలతారెడ్డి తెలుగు వ్యాకరణంలోనూ, నిత్యజీవితంలోనూ సంప్రదాయపు పొరలను చీల్చడంలో ముందు పీటిన నిలబడి "పతా పితా ప్రయోగించు పటు కఠోర కుఠారాలు" అని మహాకవి శ్రీ శ్రీ ప్రశంసను పొందిన మన పతాభి (రామిరెడ్డి) స్నేహలత భర్త. బహు వచనం శక్తికి నిర్వచనం అయింది. స్నేహలత - స్నేహలతారెడ్డి అయ్యారు.

స్నేహలతారెడ్డిది సిరులు పొంగిన క్రైస్తవ కుటుంబం. జననం 1934. జన్మించింది అరెబియాలోని ఏడెన్ నగరంలో. ఆమె తండ్రి ఏడెన్‌లోని బ్రిటిష్ రాయల్ ఆర్మీ సర్వీస్ కోర్‌లో మేజర్. ఆ పిమ్మట ఆమె జబల్పూర్ వచ్చింది. పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్య నభ్యసించి, ఆ దరిమిలా మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ. పట్టా పొందారు. ఈమె ఎనిమిదవ ఏట జబల్పూర్‌లో "బారువా" వద్ద మణిపురినృత్యంలో అక్షరాభ్యాసం చేసారు. 1943 లో కథక్ నాట్యాచార్యుడు సోహన్ లాల్ వద్ద బెంగుళూరులో కథక్ నృత్య ఫణితులు నేర్చుకున్నారు. ఆయిదేళ్ళపాటు ఈ విద్య నభ్యసించి ప్రావీణ్యం పొందారు. ఆ పిమ్మట భరత నాట్యం నేర్చుకున్నారు. ఈమె గురువులు - మీనాక్షి సుందరం, ఎల్లప్ప. భారత సంప్రదాయ నృత్యరీతులనేగాక, యూరప్ నృత్య సంప్రదాయాలను కూడా ఆకళింపు చేసుకున్న విదుషీమణి స్నేహలత. స్పానిష్ నృత్యకళను అభ్యసించేందుకు ఈమె 1951 లో స్పెయిన్ వెళ్ళారు. అక్కడ రెండేళ్ళు గడిపారు. సుప్రసిద్ధ స్పానిష్

నాట్యాచార్యుడయిన రియాలిటో సారధ్యంలో పనిచేస్తున్న డాన్స్ అకాడమీ పట్టా పొందారు స్నేహలత.

ప్రాచ్య పాశ్చాత్య నృత్య కళారీతులకు సువర్ణసేతువు అన్నట్టుగా స్నేహలత స్పెయిన్ నుంచి భారత దేశానికి తిరిగి వచ్చిన వెంటనే - ఇంగ్లీషు నాటకాలను ప్రదర్శించసాగారు. మద్రాసులో అనేక ప్రదర్శనలు ఏర్పాటు చేసారు. 1953 లో మద్రాసులోనే యువ కళాకారులను సమీకరించి "మద్రాస్ ప్లేయర్స్" అనే సంస్థను నెలకొల్పారు. ఈ సంస్థను బ్రిటిష్ కౌన్సిల్ ప్రోత్సహించింది. "నఫీల్డా ఫౌండేషన్" గ్రాంట్లు ఈ సంస్థకు వస్తూండేవి. స్వయంగా పెక్కు నాటకాలలో స్నేహలత నటించింది; దర్శకత్వం వహించింది. ప్రఖ్యాత ఆంగ్ల నాటక కర్త ఇబ్సన్ రచించిన "పెయిర్ జయింట్", ఆర్థర్ మిల్లర్ నాటకం "వ్యూ ఫ్రం ది బ్రిడ్జి", టెనిసీ విలియమ్స్ రచన "నైట్ ఆఫ్ ది ఇగూనా" ప్రదర్శనలతో మద్రాసు ప్లేయర్స్ సంస్థ కీర్తి ప్రతిష్ఠలు తారాస్థాయికి చేరుకున్నాయి. స్నేహలత నటనా వైదుష్యాన్ని శ్రద్ధగా గమనించిన సుప్రసిద్ధ లండన్ సంస్థ "ఆలివర్" ప్రఖ్యాత దర్శకుడు పీటర్‌కో నటనలో పరిపూర్ణ శిక్షణ కోసం ఆమెను "లండన్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్, స్పీచ్ అండ్ డ్రామా"కు ఆహ్వానించాడు. "మద్రాస్ ప్లేయర్స్" సంస్థ సింహళంలో అనేక నాటక ప్రదర్శనలు ఇచ్చింది. పీటర్‌కో దర్శకత్వంలో ఈ సంస్థ వారు శ్రీ లంకలో షేక్స్‌పియర్ "ట్వెల్త్ నైట్" నాటకం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో విశేషం - నటులందరూ భారతీయ దుస్తులలోనే ఆంగ్ల నాటకాన్ని ప్రదర్శించి రక్తి కట్టించడం. ప్రేక్షకులనుంచి ప్రశంసల వర్షం కురిసింది. ఇందులో ప్రత్యేక ప్రశంసలందుకొన్న ఘనత స్నేహలతారెడ్డిదే.

పతాభి—స్నేహలత ప్రేమ పుష్పం హారి కుమార్తె నందన. పిన్న వయస్సులోనే నందన ఇంగ్లీషులో పద్యాలు అల్లింది. వాటిని సమీక్షిస్తూ

సోషలిస్టు నాయకుడు డాక్టరు రామ మనోహర లోహియా "పతాభి వంటి నిండు మానిసిని, ప్రజ్ఞావంతుణ్ణి నేను చూడలేదు" అని ప్రశంసించారు. సోషలిస్టుభావాలు వతాభి కుటుంబాన్ని ప్రలోభ పెట్టాయి. స్నేహలత సోషలిస్టుపార్టీ సభ్యురాలయింది. ఆపైన లోహియా రచనల, ఉపన్యాసాల ప్రభావం మిక్కుటం, లోహియా ఎడిటర్‌గా ఉన్న "మాన్‌కైండ్" మాసపత్రిక సంపాదక వర్గంలో స్నేహలతారెడ్డిఒకరు. ఇంగ్లీసులో "ఫోకస్" అనే రాజకీయ పత్రికకూ, "మ్యూజిక్ గార్డెన్" అనే పిల్లల పత్రికకూ ఆమెసంపాదకు రాలుగా పని చేసారు. లోహియా సిద్ధాంతాలతో ప్రభావితులయిన మరొక సుప్రసిద్ధ కన్నడ రచయిత డాక్టర్ అనంత మూర్తి. ఈయన రాసిందే "సంస్కార" అనే నవల స్నేహలతారెడ్డి దంపతులు చితీకరించిన కన్నడచిత్రం"సంస్కార"కు మూలం ఈ నవలే. అంతవరకూ పెక్కు నాటకాలద్వారా సుపరిసిద్ధ రంగస్థల నటిగా వాసికెక్కిన స్నేహలతారెడ్డి చలనచిత్ర సీమలో కెమేరా కళ్ళముందు తొలిసారిగా నిలబడింది మాత్రం "సంస్కార" చిత్రంలోనే. ఈచిత్రంలో "చంద్రి" పాత్ర ద్వారా స్నేహలత ప్రేక్షకుల మనస్సులను కొల్లగొట్టుకున్నారు "ఎవరు చందిర? ఎవరు స్నేహలత?"— ప్రేక్షకులనేకాదు సెన్సార్ వారినికూడా సమ్మోహితులను చేసిన ప్రజ్ఞాలత ఆయింది పతాభి చిత్రనిర్మాతగా దర్శకుడుగా ఉన్న ఈచిత్రం సెన్సార్ ఆటంకాలు సహా ఎన్నో బాలారిష్టాలను గడిచి రాష్ట్రపతి బంగారు పతకాన్ని సాధించుకుంది

స్నేహలతారెడ్డి 1967–68 సంవత్సరాలకు మద్రాసు సెన్సార్ బోర్డు సభ్యురాలుగా పనిచేసారు. 1956-57లో మద్రాసు బాల నేరస్థుల కోర్టులో ఆనరరీ మేజిస్ట్రేట్‌గా పనిచేసారు. 1964లో ఎలిజెబెత్ రాణి ఇండియా సందర్శించినప్పుడు ఆమెకు లభించిన స్వాగత దృశ్యాలకు ప్రత్యక్ష వ్యాఖ్యాన కర్తగా ఆలిండియా రేడియో స్నేహలతారెడ్డిని ఆశ్రయించింది.

ఉత్తరకాండ - కష్టాలకారడవి

అది దేశంలో ఎమర్జన్సీ రాజ్యమేలుతున్న కాలం. ఆవి ఇందిర ప్రభుత్వపు గూఢచారిశాఖ చీకటి సామ్రాజ్యంలో రోకటి పోటులు వేస్తున్న రోజులు. ఆది 1976 మేనెల ఒకటవ తేదీ. కార్మిక దినోత్సవంగా ప్రకటించిన "మేడే" నే ఇందిర ప్రభుత్వం స్నేహలతారెడ్డి హక్కుల అపహరణ దినోత్సవంగాకూడా ప్రకటించిన రోజు. ఆ రోజున ఇందిర వేగులవాళ్లు రాజకీయ అనుమానాలపైన స్నేహలతారెడ్డిని అరెస్టుచేసి బెంగుళూరు సెంట్రల్ జైలులో బంధించారు. ఆరోపణలకు వివరణ లేదు, అడగడానికి అవకాశమూలేదు.

సినీమాలతో పరిచయం ఉన్నవారందరికీ స్నేహలత - పెక్కు అవార్డులు పొందిన కన్నడ చిత్రం "సంస్కార" లో కథానాయకి అని తెలుసు. అంతేగాదు బెంగుళూరు రంగస్థలాన్ని తీర్చిదిద్దిన ప్రసిద్ధనటి అనీ, కళారంగంలో వాసికెక్కిన కళాకారిణి అనీతెలుసు. వీటన్నింటి కంటె విశేషం స్నేహలత పేరుకు తగినట్టే జీవనరంగంలోని వివిధ శాఖలకు చెందిన వారందరికీ మిత్రురాలు. ఒకరేమిటి, సోషలిస్టు నాయకులు, మేధావులు దేశ విదేశాలకు చెందిన రంగస్థల నటులు, రచయితలు. చిత్రకారులు, సంగీత విద్వాంసులూ, అందరినీమించి ఈ జీవితానికి అర్థాన్ని, లక్ష్యాన్ని అన్వేషిస్తున్న పెక్కుమంది యువకులకూ ఆమె స్నేహితురాలు. నిరాడంబరత తొణికిసలాడుతూ కళాకాంతులీనుతూ ఆమె డ్రాయింగ్ రూమ్ విభిన్న రంగాలకుచెందిన శిష్టులకూ గోష్టులకూ నిలయంగా ఉండేది. ఆమెకంటిలో మెరుపులూ,చూపులోని కళా

కాంతులూ, మొగ్గవోని వ్యక్తిత్వం—ఎన్నడూ అన్యాయాన్ని, అకృత్యాన్ని సహించేవికావు. ఆమె ఇల్లే మిత్రబృందానికి ఒక భువన విజయం; అహోరాత్రాలూ ఆలోచనా మందిరం.

అనునిత్యం స్నేహ మధురిమలు చిందించే ఈ వ్యక్తిత్వమే స్నేహలతను కాలాగారంలోకి నెట్టింది. ఆమెచాలా కాలంగా జార్జి ఫెర్నాండేజ్ (నేటి జనతా ప్రభుత్వంలోని పరిశ్రమల మంత్రి) స్నేహితురాలు కాని మారిన పరిస్థితులలో, ఎమర్జన్సీలో, ఈ స్నేహమే విషాద పరిస్థితులకు దారితీసింది. అదే ఆమె పాలిట శాపమయింది.

ఆనాటి అర్ధరాత్రి స్నేహలత సుందర ప్రపంచం కాస్తా కుప్ప కూలింది; భయం పీడకలై నర్తించింది;ఎటుచూసినా అనిశ్చితవాతావరణం అలుముకుంది. అంతకుముందు రెండు సార్లు ఆమెకూతురు నందనను గూఢచారిశాఖవారు నిర్బంధించి ప్రశ్నలవర్షం కురిపించారు. కుటుంబంపై నిఘావేసారు. అది 1976 ఏప్రిల్ 27వ తేదీ, స్నేహలతారెడ్డి తాము నిర్మించబోయే కొత్తచిత్రం షూటింగ్‌కు అవసరమైన లైటింగ్‌కు ఏర్పాట్లుచేసుకొనేందుకు మద్రాస్‌కు వెళ్ళవలసిన రోజుఅది. ఆ రోజు సాయంత్రం నాల్గుగంటలకు పోలీసులు నందనను మూడవసారి ప్రశ్నించేందుకు పట్టుకొని దూరంగా తీసుకువెళ్ళారు. ఆ తరువాత నందన రాత్రి ఏడు గంటలకుగాని ఇంటికి చేరలేదు, ఈలోగా నందన ఆచూకీగురించి పోలీసులు ఎవరికీ తెల్పలేదు. అందోళనతో కుటుంబ సభ్యులు బెంబేలెత్తిపోయారు ఉన్నట్టుండి ఆకస్మాత్తుగా కూతురు నందన కంటికి దూరమైపోయేసరికి స్నేహలతారెడ్డిదంపతులు మద్రాసు ప్రయాణం ఆగిపోయింది. వారి మనసు వికలమైపోయింది, ఏటూతోచని పరిస్థితి. ఏమిచేయాలో తెలియని దుస్థితి. అయినా చివరికి ఎలాగయితేనేమి, మద్రాసు యాత్రముగించుకుని రావాలనే నిర్ణయించు కున్నారు. అరాత్రి

9 గంటలకు మద్రాసుకు బయలుదేరి వెళ్ళారు. కొడుకు కోణార్క్‌ను మాత్రం ఇంటివద్దనే ఉంచారు.

ఆరాత్రి, అర్ధరాత్రి ఎవరో ఇంటితలుపు తట్టారు "టెలిగ్రాం, టెలిగ్రాం" అంటూ పెద్దకేక వినిపించింది. కోణార్క్ గబగబా వెళ్ళి తలుపుతీసాడు. ఆవెంటనే కోణార్క్- కాస్తా పోలీసుల చేతులలోచి క్కాడు పోలీసులు మందగా వచ్చి ఇంట్లో చొరబడ్డారు. కోణార్క్ తలిదండ్రులు మద్రాసు వెళ్ళిపోయారని తెలుసుకున్న పోలీసులు నిద్ర మంచంనుంచి ఆర్ధనగ్నంగావచ్చి తలుపు తీసిన కోణార్క్‌ను కాస్తా పోలీసు స్టేషన్‌కు తీసుకు పోయారు. దొమ్మిగా చొరబడ్డ పోలీసులలో పెక్కుమంది ఆ ఇంటిని కొల్లగొట్టసాగారు. 84 ఏళ్ళ వృద్ధుడయిన స్నేహలత తండ్రినీ, పనివాళ్ళనూ ప్రశ్నలతో వేధించారు. మరుసటి దినం ఉదయం ఆరు గంటలకు గాని పోలీసులు ఆ ఇంటిని విడిచిపోలేదు.

స్నేహలతారెడ్డి దంపతులు మద్రాసు చేరుకున్న మరుసటి రోజు ఉదయమే – ఒక దుర్వార్త విన్నారు. ఆ రోజు తెల్లవారుజామునే వారి చిరకాల మిత్రుడూ, ప్రస్తుతపు ఆంధ్ర యూనివర్సిటీ వైస్-చాన్సిలర్ ఎం. ఆర్. అప్పారావు సహోదరుడయిన ఎం. ఎస్. అప్పారావునూ, ఆయని కుమార్తెనూ అరెస్టు చేశారు. ఈ విషయం స్నేహలతారెడ్డి దంపతులకు తెలిసింది. వెంటనే వారు బెంగుళూరుకు ఫోన్ చేయాలని ప్రయత్నించారు. కాని అప్పటికే వారి ఫోన్ తీగెలను తెంచివేసారు వేగులవాళ్ళు. ఫోన్ పలకలేదు, చేసేదిలేక బెంగుళూరులో తమ పక్కింటి వారికి ఫోన్ చేస్తే ఆ క్రితం రాత్రి జరిగిందంతా తెలిసింది. కోణార్క్ ఇంకా ఇంటికి చేరలేదని తెలుసుకున్నారు. రానున్న ప్రమాదం అర్థమయింది. ఇంక లాభంలేదు, వెంటనే బెంగుళూరు వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నారు. పెట్టే బేడా సర్దుకునేందుకు హోటల్‌కు వెళ్ళారు

హోటల్‌కు చేరేసరికే స్నేహలతారెడ్డి దంపతుల కోసం పోలీసులూ, వారి కారూ వేచి ఉంది. పోలీస్ ఎస్కార్ట్‌తో స్నేహలతారెడ్డి దంపతులు బెంగుళూరుకు తిరుగు ప్రయాణం కట్టారు.

బెంగుళూరు చేరగానే వారిని సరాసరి కార్లటన్ హౌస్‌కు తీసుకు వెళ్ళారు పోలీసులు. వారిని అక్కడే నిర్బంధించారు. మిగతా వారిని ఇంటికి తీసుకు వెళ్లారు. కోణార్క్ అతీగతీ స్నేహలతారెడ్డి దంపతులకు అంతుబట్టలేదు. ఆ క్రితం రోజు రాత్రి మద్రాసు ప్రయాణం, ఆ తరవాత ఆ మరునాడే బెంగుళూరుకు మళ్ళీ తిరుగు ప్రయాణం – విశ్రాంతిలేని కారణంగా స్నేహలతారెడ్డి దంపతులు బాగా డస్సిపోయారు. బెంగుళూరుకు తిరిగి వచ్చిన రాత్రంతా స్నేహలతారెడ్డి దంపతులను పోలీసులు ఒక గదిలో నిర్బంధించారు. కూచున్నవాళ్ళు కూచున్నట్టుగానే ఉండిపోయారు. ఇంతకూ ఈ నిర్బంధానికి కారణం ఏమిట్రా అంటే "దొర గారు ఇప్పుడే వస్తారు" అని డ్యూటీలో ఉన్న గార్డు చెప్పాడు. ఆయితే ఆ రాత్రి కార్లటాన్ హౌస్‌కు ఏ దొరా (అధికారి) రాలేదు. కాని ఖైదీలకు నిద్ర సుఖం లేకుండా చేసారు: అనుక్షణం ఉద్రేక పూరిత వాతావరణంలో బీతావహ స్థితిలో ఉంచారు. కోణార్క్ సంగతులు ఏమాత్రం తెలియనివ్వలేదు. తన బిడ్డ గురించి సమాచారం అందనందున ఆ మరునాటి సాయంత్రానికి స్నేహలత మనస్సు మనస్సులో లేదు, పిచ్చెక్కినంత పనయింది.

చివరికి ఈ దంపతులిద్దరినీ గుచ్చి గుచ్చి ప్రశ్నించడానికని వేర్వేరు గదులకు తీసుకు వెళ్ళారు. ఉద్దేశపూర్వకంగా చేయనివ్వండి, యాదృచ్ఛికంగా జరగనివ్వండి – దంపతులను పోలీసులు మహా వేధించారు, విసిగించారు. పోలీసులు ప్రశ్నించకముందే, మాటలు తూగక

ముందే – స్నేహలత కంఠస్వరం గాద్గదిక మయింది: కన్నీళ్ళు దిగ మింగుకుంటూ తానుగానే అన్నది: 'నా కొడుకును నావద్దకు తీసుకురండి. నా భర్తను విడిచిపెట్టండి. నా కూతుర్ని వేధించనని హామీ ఇవ్వండి. నాకు తెలిసిన విషయాలన్నీ మీకు చెబుతా' అన్నది. ఆమె ఈ మాటలనే ఎరకూ, రహస్య జీవితంలో ఉన్న ఒక రాజకీయ నాయకునితో వారికి స్నేహాలు ఉన్నాయని తప్ప రెడ్డి దంపతులపైన మరొక అనుమానానికి సాక్ష్యంలేదు– కాని ఈ కొత్త మాయా ప్రపంచానికి స్నేహలత చాల కొత్త, అమాయకురాలు. అసలే అలసిపోయింది, నిద్రకు వెలిఅయింది, కన్నకొడుకును గురించి ఒకటే ఆందోళన పడుతోంది. ఈ పరిస్థితులలో ఆమె నోటినుంచి వెలువడిన మాటలలో చేయని నేరానికి కూడా చేసినట్టు ఒప్పుచల అవుతున్న ధ్వని మాత్రం వచ్చింది.

ఆమె కుటుంబ సభ్యులందరూ క్షేమంగానే ఉన్నారన్న నమ్మకం కల్గించడానికి వారందరినీ స్నేహలత గది వద్దకు పోలీసులు తీసుకు వచ్చారు. అ తర్వాత అందరినీ తిరిగి ఇంటికి పంపించివేశారు . కాని ఆమెను మాత్రం ఒంటరిగానే గదిలో అట్టిపెట్టారు. ఇలా వారం రోజులు గడిచాయి. స్నేహలతను పదే పదే ప్రశ్నలతో వేధించారు; అయినా చెప్పడానికి ఏమీలేదు. ఆమె బెడ్డింగూ బట్టలూ, ఆహార పదార్థాలూ తీసుకురావడానికి కుటుంబ సభ్యుల్ని అనుమతించారు. ఆమెను రాజకీయ ఖైదీగా పరిగణించారు: కుటుంబ సభ్యులు ఆమెను అప్పుడప్పుడూ కలుసుకోవడానికి అనుమతించారు. స్నేహలతను నిర్బంధించిన కార్లటన్ హౌస్ ఒకప్పుడు వైస్ - ఛాన్సలర్ వసతి గృహం. ఈ భవంతి సువిశాలమయిన ఆరుబయలులో స్నేహలత తనను చూడవచ్చిన కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రంపూట విందారగించేవారు.

మే 7వ తేదీ సాయంత్రం వరకూ ఈ దినచర్య ఇలాగేసాగింది. ఆ రోజురాత్రి భర్త పతాభి, విద్యా, భోజనం తయారు చేసుకునివచ్చారు. కాని స్నేహలత ఉంటున్న కార్లటన్ హౌస్‌కు తాళంవేసి ఉంది. అక్కడ నిర్మానుష్యంగా ఉంది. ఒకవేళ స్నేహలతను మళ్ళీ ప్రశ్నల వర్షం కురిపించడానికి వేరొక చోటుకి తీసుకువెళ్ళి ఉంటారని భావించి పతాభి, విద్యా ఆ భవంతి వద్దనే బైఠాయించారు. రాత్రి 10–30 వరకూ వేచి ఉండి ఇంటికి వెళ్ళిపోయారు. అయితే మళ్ళీ అర్ధరాత్రి కార్లటన్ హౌస్‌కు వచ్చారు. మళ్ళీ అదే దృశ్యం – నిర్మానుష్యం, వేసిన తాళం తీయ లేదు. ఇంటికి తిరుగు ముఖం పట్టారు. అదే పనిగా ఫోన్ కాల్స్‌చేశారు. విఫల యత్నం. ఆ రాత్రి కుటుంబ సభ్యులు ఎవరూ రెప్పవాల్చలేదు ఆ మరునాడు ఉదయం - గుర్తు తెలియని వ్యక్తే అయినా దయార్ద్ర హృదయుడు పాపం ఇంటికి వచ్చి, బహుశా స్నేహలతను జైలుకు తీసుకు పోయి ఉండవచ్చునని చెప్పి పోయాడు:

ఇది ఇలా ఉండగా ఇంతకూ స్నేహలత ఏమైనట్టు? మొదట్లో ఆమెను అరెస్టు చేసినప్పుడు పోలీసులు ఎంత మోసంగా ప్రవర్తించారో అలాగే ఈసారికూడా కుటుంబ సభ్యులకు తెలియకుండానే ఆమెను జైలుకు మోసంతో తరలించారు. జైలుకు వెళ్ళబోయే ముందు ఆ రోజు మధ్యాహ్నం తనను విడుదల చేయబోతున్నట్టూ, కనక సరంజామా సర్దుకోవాలన్నటూ. ఆమెకు పోలీసులు చెప్పారు. కాని తీరా ఆమెను మొదట తీసుకు వెళ్ళింది మేజిస్ట్రేట్ గది వద్దకు. ఆక్కడ యధావిధిగా కర్మకాండ పూర్తి అయింది. చివరికి మేజిస్ట్రేట్ "మిమ్మల్ని డిటెన్షన్‌కు పంపిస్తున్నాను" అన్నాడు కాని 'ఏమిటిది' అని స్నేహలత ప్రశ్నించినపుడు పోలీసువాడు మాత్రం "ఆ! ఇదే ముందిలెద్దూ అంతా లాంఛనం" అనీ, బెయిల్‌మీద విడుదల కావచ్చుననీ చెప్పాడు. జామీ

నుకు కుటుంబ సభ్యులు తగిన డబ్బు సమకూర్చుకున్న వెంటనే విడు దలవుతారని మేజిస్ట్రేట్ ధృవపరచాడు. తనను గురించిన సమాచారం తన భర్తకు ఫోన్‌చేసి తెల్పమని స్నేహలత ఒక పోలీసు అధికారిని అడిగింది అతడు సరే నన్నట్టు నటించి, ఫోన్ దగ్గరకు వెళ్ళి, డయల్ చేస్తున్నట్టే చేసాడు. కాని నిజానికి ఆతను పతాభికి ఫోన్ చేయనేలేదు. ఆ మరునాటి ఉదయం వరకూ స్నేహలత గురించిన సమాచారం తెలి యక కుటుంబాన్ని అంధకారంలోనే ఆట్టి పెట్టారు అధికారులు.

ఈలోగాకొన్ని పత్రాలపై ఏవో సంతకాలు జరిగాయి, ఉత్తర్వులు జారీఅయ్యాయి. స్నేహలతను వ్యాన్‌వద్దకు తీసుకు వెళ్లారు-కార్లటన్ హౌస్ వద్దకే తిరిగి తీసుకవెడతాకన్నట్టే అనిపించింది. అది సాయం సమయం. ఉదయభానుడు పశ్చిమదిక్కుకుచేరాడు. చీకటితెరలు కమ్ము కుంటున్న సమయం. ఆ చిరుచీకట్ల సంధ్యా సమయంలోనే స్నేహలతను కటికి రాతిగోడల కబంధ హస్తాల వెనక దాగిన కారాగారంలోకి-బెంగుళూరు సెంట్రల్ జైలుల్లోకి తోశారు, బంధించారు. జైలు అవరణలోకి ప్రవేసించగానే మున్ముందు జరుగనున్న అవమాన పరంపరలో తొలి పర్వాన్ని స్నేహలత అనుభవించింది. బెడ్డింగునూ బట్టలనూ, చుప్తాగా తణిఖిచేసారు. జైలు రిజిష్టరులో ఆమె చేవ్రాలు తీసుకున్నారు, వేలిము ద్ర వేయించుకున్నారు; ఆమెబట్టలు ఊడదీశారు, నోటమాటకూ చేతి రాతకూ అతీతమయినవిధంగా అమెశరీరాన్ని "సోదా" చేశారు. తర్వాత ఆమెను తీసుకుపోయి చిమ్మచీకట్లు కమ్ముతున్న చిన్నగదిలో నిర్భందిం చారు. అక్కడ ఒక మనిషికి మించి జాగాలేదు. ఆగదికి ఓమూల టాయిలెట్‌కు బదులు చిన్నరంద్రంఉంది. మరొకమూల తలుపూ, మలుపూ లేని అడ్డుగోడల 'మదుగు' ఉంది. అదృష్టవశాత్తూ ఆమెవద్ద బెడ్డింగు ఉంది అది ఆకాస్త జాగాలోనే నేలమీద పరచుకుని ఆరాత్రి వెళ్లమార్చు

కుంది. తన అతీగతీ కుటుంబ సభ్యులెవరూ పట్టించుకోలేదన్న ఆవేదన కొలదీ ఆమె అప్పటివరకూ అనుభవిస్తున్న భయాందోళనలను కాస్తదిగ మింగుకుంది. కాని తనభర్తా, కుటుంబసబ్యులూ ఆరాత్రంతా తనను గురించే అందోళనలో ఉన్నారనిగానీ, వారికీ నిద్రాహారాలు లేవనిగానీ, పోలీసువారు చేసినట్టు నటించిన ఫోన్‌కాల్స్ పచ్చిబూటకమనిగానీ స్నేహ లతకు తెలియదు.

ఆ మరునాటి ఉదయమే కుటుంబసబ్యులు జైలుకువచ్చి ఆమెను చూసి, జామీన్ దరఖాస్తు దాఖలుచేయడానికి మేజిస్ట్రేట్ ఇంటికివెళ్లారు. లాయరు లాంఛనాల ప్రకారం దరఖాస్తు దాఖలుచేస్తే స్నేహలతకు జామీను ఇస్తానని మెజిస్ట్రేట్ హామీఇచ్చాడు. అయితే లాయరుకుమాత్రం నమ్మకం కుదరలేదు. అయినా లాంచనాలు పూర్తిచేశాడు. "ఇది బెయిల్ ఇవ్వదగిన కేసుకాదు" అని ప్రయివేట్‌గా అధికారులు లాయరుకు చెప్పారు. మళ్లీకేసుకథ మొదటికివచ్చింది. స్నేహలత కఠిన జైలు జీవితానికి ప్రారంభోత్సవం జరిగింది. భారత శిక్షా సంస్కృతి (పీనల్‌కోడ్) 120, 120-ఎ. నిబంధనల కింద స్నేహలతపైన చార్జిషీటు మోపారు. చట్టబద్ధ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రఅనే నేరారోపణ చేశారు. అయితే అభియోగాన్ని రుజువుచేయలేని ప్రభుత్వం ఆ ఆరోపణలను చివరకు ఉపసంహరించుకొనక తప్పలేదు. కాని స్నేహ లతను మాత్రం జైలులోనే నిర్బంధించుతూ వచ్చారు. ఈసారి ఆమెను అంతరంగిక భద్రతా చట్టం (మీసా) కింద నిర్బంధించి ఉంచారు. 'కుట్ర' కాస్తా 'మీసా' గా మారింది।

జైలుజీవితపు భయానక దృశ్యాలు క్రమంగా స్నేహలత అనుభవంలోకి రాసాగాయి.

రాజకీయ ఖైదీగా ఆమెకు కొన్ని సౌకర్యాలు పొందే హక్కుఉంది కాని వాటిని ఆమెకు దూరంచేశారు 'సి' క్లాస్ ఖైదీలతోపాటు డిక్లైన్ చేశారు. పురుష ఖైదీలలో సరసనే స్త్రీ ఖైదీలను ఉంచరాదన్న జైలు నిబంధన నొకదాన్ని సాకుచేసుకొని ఇతర 'షిసా' ఖైదీలతో కలిసి ఉండడానికి స్నేహలతకు అవకాశం ఇవ్వలేదు. అమెను ఒంటికొట్లో (విడిఖైదు) నిర్బంధించిఉంచారు. వారానికి రెండుసార్లు మాత్రం కుటుంబ సబ్యులు ఒక్క గంటసేపు ఆమెను కలుసుకొని సంభాషించడానికి అనుమతించారు. ఛీఫ్‌వార్డెన్‌గారికి కోపం తెప్పించడం పాపం. అయితే ఒకసారి స్నేహలత అలాంటి కోపం తెప్పించినందుపల్ల ఛీఫ్‌వార్డెన్ రెండుసార్లు ఆమెకుటుంబ సబ్యులను ఇంటర్వ్యూకు అనుమతించకుండనే తరిమికొట్టాడు. ఆమె అప్పటికే చాలాకాలంగా 'అస్తమా' జబ్బుతో తీసుకుంటుంది. జైలులో ఆజబ్బు తీవరించి దినగండంగా మారింది.

వెన్నులోనొప్పి, దగ్గు రోజూరావడం, శ్వాసతీవరించడం, రోగ నిర్మూలనకు అనువైన మందులివ్వకపోవడం నరాలవ్యాధి ప్రబలడం- ఈ అన్నిజబ్బులకూ 'సర్వరోగనివారిణి'లా ప్రభుత్వడాక్టర్లు ఆమెకు ఇచ్చినమందులు నిద్రమాత్రలేసుమా.

జైలులో చనిపోతే ఆమిన్నువిరిగి తమమీద ఎక్కడ పడుతుందో నన్న భయంకొద్దీ స్నేహలతను అధికారులు చివరకు 1976 డిశంబరు చివరివారంలో పెరోల్ మీద విడుదల చేశారు. అప్పటికేస్నేహ ఆరోగ్యం క్షీణించిపోయింది. విడుదలఅయిన అయిదురోజులకే మళ్లీ 'అస్తమా' తీవరించింది. 1977 జనవరి 20న సుప్రసిద్ధనటి స్నేహలత తను ప్రేమించిన ప్రజలనుంచీ, తానుఆరాధించిన కళారంగంనుంచి శాశ్వతంగా దూరమయిపోయారు.

"డైరీ" చెప్పిన స్నేహలత గాథ

22 జులై 1976 : అటో ఇటో తేల్చే దుర్దినం కాస్తా గడిచిపో యింది - అంతా నిమిషాలలో అయిపోయేది. నాడి ఆడడం లేదు - అనేకసార్లు కళ్ళు బయర్లు కమ్మాయి- ఏమీ పుచ్చుకోలేదు.

23 జులై 1976 : స్తిమితంగా లేను, బలహీనంగా ఉన్నాను, అంతా ఆయోమయంగా ఉంది. లోపలికి ఏమీ పుచ్చుకోలేదు.

24 జులై 1976 : బలహీనంగా ఉన్నాను. ఒకటి రెండు సార్లు కళ్ళు తిరిగిపోయి అయోమయంగా ఉన్నాను- భోజనం మాత్రమే చేశాను. రోజల్లా విపరీత మైన ఆయాసంగా ఉంది.

25 జులై 1976 : రోజల్లా ఏకాంతం. చావుకు దగ్గర్లో ఉన్నాను - వెంటనే నన్ను విడుదలయినాచేయాలి, పెరోల్ అయినా ఇవ్వాలి.

26 జులై 1976 : రాత్రంతా కళ్ళు తిరిగిపోవడంవల్లా, వెన్ను పోటువల్లా నిద్రపోలేదు. డాక్టర్లు పరీక్షించారు, గుండెను పరిశీలించారు. లేదా రక్తపు పోటు చూశారు. ఎవరూ నిజంగా శ్రద్ధతో చూడనే

లేదు- ఏమిటి ఉన్మాదం, వైపరీత్యం! నిన్నటి నుంచీ 'ఆస్తమా' పీడిస్తోంది- ఇంకాతీవరించ లేదు. వారం రోజుల తరవాత డాక్టర్ నెల రోజులపాటు సెలవుమీద పోతున్నాడట. నా గతేంగాను? నా ఆరోగ్యం చూస్తైనా వీళ్ళు నన్ను విడుదల చేయకూడదూ? కనీసం పెరోల్ ఇవ్వకూడదూ? ఇక్కడ పరిస్థితుల మూలంగా నేను బతికి ఉండీ చచ్చినట్టే - ఇంతగా రోజూ 'ఆస్తమా' రావడం నే నెరు గను— ఆస్తమా క్రమంగా తీవరిస్తోంది-ఏమో ఇంజక్షన్లూ వగైరా తీసుకుంటున్నాను. కాని ఇక్కడ నాకు మంచి వైద్యం దొరకలేదు — త్వరలో నా నరాలన్నీ పట్టు తప్ప బోతు న్నాయి— నాకు తెలుసు, పట్టు తప్పేస్థితిలోనే ఉన్నాను— నేను ఇంటికి పోవాలి, నా కుటుంబ సభ్యుల మధ్య గడపాలి. అయ్యా నన్ను త్వరలో విడుదల చేయండి, నాబిడ్డకోణార్క్ విదేశాలకు వెళ్లకముందే విడుదల చేయండి, అయ్యా...

కోణార్క్‌ను చూశాను - కాని అరగంట సేపు కూడా చూచుకోలేదు- ఇంక నేనిక్కడ ఉండ లేను, దయఉంచి విడుదల చేయండి: నామీద కేసేమీ లేదని పోలీసులే అంటున్నారుగా - నా ఆరోగ్య పరిస్థితి విషమిస్తోంది. ఇందుకు

బాధ్యులు జైలు అధికారులే. జైలుకు వచ్చిన మొదటి రోజుల్లో ఆసుపత్రికి వెళ్ళకుండా నన్ను అడ్డగించారు వాళ్ళు. అలా అడ్డగించి నందువల్లనే నేను కుమిలిపోతున్నాను. భీతిల్లి పోతున్నాను—మూడు నెలలుగా రోజూ ఆస్తమా వస్తోంది. ఇదేం తమాషా కాదు! నేను దాదాపు మృత్యుముఖంలో గడుపుతున్నాను. అయినా వీళ్ళు ఈ సత్యాన్ని దాచాలని చూస్తున్నారు. వీళ్ళకి సిగ్గు లేదూ? వీళ్ళందరూ అమానుష లేనా?

27 జూలై 1976 : ఈసారి సాయపడండని నేను కోరదలచలేదు, అని డాక్టర్‌కు చెప్పేశాను-నన్ను చావనివ్వండి, నా శవాన్ని వీళ్ళ మకుటాలలో దాచుకో మనండి. మనిషి ప్రమాదంలో ఉన్నా వీళ్ళు ఉలకరు, పలకరు, నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుంటారు- అవును వాళ్ళ పిచ్చి వాళ్ళకి అనందం. అలాగే కానివ్వండి.

వెన్నుపైన ఎడమ పార్శ్వంలో నొప్పిగాఉంది, ఎంతో బాధతో శ్వాస పీల్చవలసి వస్తోంది- చాలా అలసటగా ఉంది, కళ్ళు బయర్లుకమ్మి పోతున్నాయి. నేనెంత డస్సిపోయానో, శవా కారంలా మారిపోయాను. ఎవడూ పరీక్షించనే లేదు.కళ్లుతిరిగిపొతున్నాయి, ఇప్పుడంతా నాకు ఏదో ఆయోమయంగాఉంది. వెంటనే అలా తల

వాల్చకపొతే నాగుండె ఆగిపోయినట్టు గా విపరీ
తమైన అలసటగాఉంది, జోగిపోతున్నాను.
చావు అంత తేలికయిందా? అంత అర్థంలేనిదా?
తర్వాత గంట కదచిపోయింది. ఏదో ఆవేదన,
బాధ. మనస్సు కకావికలుగాఉంది. శ్వాస ఆడ
టంలేదా?

అరడజనుసార్లు కళ్లు బయర్లు కమ్మాయి-చివరికి
తెమలుకున్నాను - పోటుపొడిచి సద్దు మణిగి
నట్టుగా ఆరమోచ్పుగా కళ్లు తిరిగాయి - ఇంజ
క్షన్ ఇచ్చిన తరవాత సొక్కిపోయి సొమ్మ
సిల్లాను - అయినా క్షణం సేపుకూడా బాధను
మరవ లేకపోయాను.

అబ్బా, మృత్యువు ఎంత చిత్రమయింది ...
ఇదేదోనాటొహేనా? పూర్తి నిజంకాదూ? ... ఆ
రోజుసాయంత్రం నోట మాటామంతీ లేకుండానే
కోణార్క్‌ను ఎలా కలుసు కున్నాను? నా
కోణార్క్‌ను కలుసుకోగల్గగడం నాదెంత అదృష్టం?
మళ్లీ అతణ్ణి అలా చూడగల్గడం ఎంత అదృష్టం...
నా ప్రియమైన చిన్నారి ముద్దుముఖాన్ని, అంజ
లినీ, రోజాని, పచేల్‌నూ చూడగల్గాను -
ఎంత అదృష్టం: మరి నన్ను వదలరేం?
ఎందుకు ఉంచారో ఇక్కడనన్ను?

28 జులై 1976 : ఆది కాళరాత్రి. దుష్టరాత్రి; యమబాధలో
ఉన్నాను - అలసిపోయి ఉన్నాను. ఈ దుస్థితి

నుంచి మోషం ఎప్పటికో? పోలీస్ ఇన్స్ పెక్టర్ జనరల్, ఒక స్నేహితుడు, జైలు సూపరింటెండెంటు వచ్చారు- నా కేసుగురించి సిఫారసు చేయనందుకు వాళ్లకి ఫిర్యాదు చేశాను- కాని వాళ్లవైఖరి నాఅంచనాలు తల క్రిందులు చేసింది. ముఖ్యంగా జైలు సూపరింటెండెంటు వైఖరి నన్ను బాధించింది. అత డొక దగుల్బాజీ.

ఉదయం పదకొండు గంటల సమయం ... ఇంకా నాకప్పటికి టీ ఇవ్వలేదు ఉదయం బిఫినూలేదు ఏదోక్షణంసేపు నా పట్ల ఆర్ద్రతతో ఉన్నట్టు కన్పించారు అంతే ఆ తక్షణం 'దీన్ని పట్టించుకో నక్కర్లేదు' అన్నధోరణిలో వ్యవహరించారు.ఒక్క-ఐ.జి.పి మాత్రం ఎదుటివారి ఇబ్బందుల గురించి ఆలో చించగల వ్యక్తిగా మానవత్వం ఉన్న వ్యక్తిగా కనిపించాడు. ఐ జి.పి అదగ్గరలోఉన్నప్పుడు మాత్రం అన్ని సంతృప్తిగానే అమలు జరుగు తాయి. మిగతాసమయాల్లో మనగతి పట్టించు కొనేవాడు ఉండడు. దగ్గు తెరలు తెరలుగా పొరలు పొరలుగా పెగుల్కొని వస్తోంది- గొంతు కండరాలు బాధపెడుతున్నాయి:

29 జూలై 1976 : గతరాత్రి బొత్తిగా నిద్రలేదు- తెరలు తెరలుగా ఎక్కి ఎక్కి ఏడుపు -ఆపుకొనలేక పోయాను

ఎంత చిన్నపనిచేసినా, ఓ ఆద్దం తుడిచినాచాలు ఇంతలోనే డస్సి పోతున్నాను కార్టిసాన్ (హార్మోన్)వాడడం వల్లనేమో నా గుండెకాయ దెబ్బతిని ఉంటుందని భయపడుతున్నాను. ఏ కొంచెం ఒళ్లొంచి పనిచేసినాచాలు వెంటనే పట్ట జాలని శ్వాస, విపరీతంగా చెమటపోస్తాయి, ముఖ్యంగా నామెడ, వెన్నూ బాధిస్తున్నాయి. ఎడమ పార్శ్వం చాలాసార్లు బాధిస్తోంది.

సాయంత్రం 5-30 గంటల సమయం! కోణార్క్ ఇతరులూ వస్తారని చూశాను. దారులు కాచాను, ప్చ్! ఎవరూరానేలేదు. ఆ సాయంత్రం, ఆ రాత్రంతా మనస్సు మనస్సులో లేదు.ఆవేదన. భోజనం, బట్టలూవచ్చాయి. కాని కోణార్క్ మాత్రం రాలేదు. వాడికి ఏం జరిగిందో? వాడు ఏం బాధ పడుతున్నాడో? ఇంట్లో ఎవరైనా మంచం పట్టారా? ఆదేవుడు నన్ను రక్షించుగాక! నా కేసు విషయమై సూపరింటెండెంటు సిపారసు చేయనందుకు నేను కలత పడతానని భావించి అతనిపైన మనవాళ్లంతా కత్తికట్టారా? — అతడి జైలులో పూర్తిగా అస్వస్థు రాలయ్యాను, దాదాపుగా చచ్చి పడిఉన్నాను. అయినా నన్ను ఆసుపత్రిలో ఉంచాలని తాను సిఫారసు చేయలేనని సూపరింటెండెంట్ అంటున్నాడు!

లేదు లేదు, అతడంత తెలివితక్కువ దద్దమ్మ కాలేదు, అంత పిసినిగొట్టుకాలేడు. అతడూ బిడ్డల తండ్రే. నిరాశకు అర్థం అతనికి తెలిసి ఉండాలి. నిరాశలో ఉన్న స్త్రీమూర్తి ఎలా ఉంటుందో కూడా అతనికి తెలిసిఉండాలి - అవును అతనంత చిలిపివాడుగా తేలిక మన స్తత్వంగల వ్యక్తికాలేడు. చూపులకు మంచి వాడుగానేఉంటాడు కాని ఏదోభయం పీడిస్తూం డాలి అనుకున్నాను- ఓ! దేవా! నావాళ్లు నన్ను చూడ్డానికి ఎందుకురాలేదో నాకుతెలియదు.

స్నేహలతారెడ్డి
సెంట్రల్ జైల్

29 జూలై 1976

హోంశాఖ కమిషనర్‌గారికి,
ప్రభుత్వ కార్యదర్శిగారికి,
హోంశాఖ
విధానసౌధ

గౌరవనీయులైన కమిషనర్‌గారికి,

ఇప్పటికి మీకు మూడు ఉత్తరాలు రాశాను. కాని వాటికి ఇంత వరకూ మీనుంచి తిరుగు జాబులు రాలేదు. అందువల్ల నా ఉత్తరాలు మీకు అందాయో లేదో నాకు స్పష్టంగా తెలియడంలేదు. నా జబ్బు గురించి తాజాగా రాసిన ఉత్తరం ఈ నెల 15 వ తేదీన రాసింది.

22 వ తేదీన నాకు పెద్ద ఎత్తున ఆస్తమా జబ్బు వచ్చింది. శ్వాస ఆడక గంటకు పైగా పెనుగులాడాను. సహాయం కోసం అరిచాను. ఆక్రోశించాను. గంట తరవాతగాని డాక్టర్ రాలేదు. ఆరోజున, ఆ జబ్బులో ఉన్న నాకు ఆ పెనుగులాట మూడే మూడు నిమిషాల జీవన్మరణ పోరాటం అని డాక్టరుగారూ, ఆ సమయంలో నా చుట్టూ చేరిన వారి అభిప్రాయం. మూడు నెలలనాడు నేనీ జైలుకు వచ్చినప్పుడే నాకు తీవ్రమయిన బ్రోంకైల్ ఆస్తమా ఉందని నా కుటుంబ సభ్యులూ, నేనూ అధికారులకు తెలిపి ఉన్నాం... జైలులో ప్రవేశించినప్పటి నుంచీ ఈ ఆస్తమా తీవ్రరించింది; మార్పేమీ లేదు. పైగా అన్యాయంగా నన్ను జైలులో నిర్బంధించడం వల్ల కూడా నేను మానసికంగా కుంగిపోయాను. నాకు మధ్యలో ఫిట్స్ వస్తున్నాయి. ఇవి ఆస్తమాను మరింత రెట్టిస్తాయే గాని తగ్గించవు. కొద్ది రోజులైనా నన్ను ఆసుపత్రికి పంపవలసిందిగా కోరాను. కాని పట్టించుకోకుండా దాటవేశారు. ఒక రాత్రి ఆస్తమా వచ్చింది. కాని డాక్టర్ గంటవరకూ రాలేదు. ఎలాగో అదృష్టవశాత్తూ డాక్టర్ వచ్చేదాకా నిలదొక్కుకున్నాను. ఆ రోజు తర్వాత నన్ను పరీక్షించడానికని నల్గురు సర్జన్లు వచ్చారు. నేను ఏలర్జీ రోగిననీ, ఈ ఒంటికొట్టు నిర్బంధం ఆమె ఆస్తమా తగ్గడానికి దోహదకారి కాదనీ, అందువల్ల వెంటనే ఆసుపత్రికి నన్ను తరలించాలనీ నలుగురు సర్జన్లూ సిఫారసు చేశారు. కాని ఏ ఒక్క డాక్టరూ నన్ను ఆసుపత్రిలో ఉంచాలని సిఫారసే చెయలేదని 20 రోజుల తర్వాత అధికారులు నాతో అన్నారు. ఆ పిమ్మట నేను విక్టోరియా ఆసుపత్రికి వెడుతూ వస్తూ ఉండే దాన్ని ఇక ఆ తతంగమంతా మరొక దారుణ గాథ. ఎంత సేపూ నన్ను ప్రయివేట్ వార్డులో ప్రవేశించకుండా చేసేందుకు రకరకాల సాకులు సృష్టించారు. ఆ నాడు నేను జాగ్రత్తపడవలసిందెల్లా- వరసగా

ఆస్తమా దగ్గు తెరలు రాకుండా కాస్త వెసులుబాటు చిక్కించుకోవాలని మాత్రమే: అందులోనూ నన్నసలు ఎందుకు నిర్బంధించారో తెలియ నందున మానసికవేదనతో తీసుకుంటున్నాను. అందువల్ల ఆస్తమా దాడాపు ప్రతీ రోజూ వస్తూనే ఉంది. కార్టిసాన్, ఆరోగ్యానికి చేటుతెచ్చే ఇతర మందులూ (ఇవి అస్తమా నిదానించడానికి తోడ్పడవచ్చునుగాని శరీరానికీ, చర్మానికీ హానికరం) తీసుకుంటూనే ఉన్నాను - అయినా నా ఆరోగ్యం నానాట తీసికట్టుగా ఉంది...

.....22 వ తేదీన ఒక ఘటన జరిగింది. ఇది తీవ్ర మయింది. ఈ విషయాన్ని అధికారులు గుర్తించకపోతే కనీసం ప్రభుత్వ మైనా చెవి కెక్కించుకోవాలి. ఈసారి జబ్బు తీవరించినప్పుడు నేను శాశ్వతంగా కన్నుమూయవచ్చు. అప్పుడు సమయం మించిపోతుంది. నిరంతరం ఆస్తమా తీవ్రతను నేను భరించలేకుండా ఉన్నాను. భరించే శక్తి నాలో నశించింది, తరచుగా కళ్ళు బయర్లు కమ్మిపోతున్నాయి. నా తప్పేమిటో, నేనెందుకు జైలులో ఉన్నానో తెలియక నిరాశా ఘడియ లలో మగ్గుతున్నాను. నా ఒక్క కొడుకూ కొణార్క్ వచ్చే నెల ఆమె రికా వెళ్ళిపోతున్నాడు. నా పైన ఏ కేసూ లేనందున నన్ను విడుదల చేస్తారన్న ఆశతో గడుపుతూ వచ్చాను. అయితే ఆ ఆశ ఫలించే ఆశా రేఖలు కన్పించనందున కనీసం కోణార్క్ వెళ్ళబోయేముందు కొలది రోజులయినా బిడ్డతో గడపాలన్నవాంఛ నాలో తీవ్రరించినందున ఈ లేఖ రాస్తున్నాను— తల్లి మనస్సు ఎలా క్షోభిల్లుతుందో మీరు అర్థం చేసుకో వాలి- అందులోనూ నేను జైలులో మగ్గవలసిన ఆగత్యం ఎంతమాత్రం లేదని మీరంతా తెలుసుకున్నప్పుడు తల్లి మనస్సు ఎలా క్షోభిస్తుందో మీరు ఆర్ధం చేసుకోవాలి నా జీవితం ఆరమరికలులేని పుస్తకం. ఈ

కారాగారవాస జీవితానికి అర్హమైన ప్రజా సేవ నేను నిజంగానే చేసిఉంటే ఎంత బాగుండేదోనని అప్పుడప్పుడూ అనిపిస్తూంటుంది నాకు.

నన్ను విడుదల చేయడం సాధ్యం కాకపోతే కనీసం దయఉంచి పెరోల్‌మీద నన్ను పంపించండి. కొంతకాలం నాకుటుంబ సభ్యులతో, నా కొడుకుతో గడిపి రావాలనిఉంది. ఏకాకినై పోతున్న మనస్సు నన్ను కుంగదీస్తోంది. నేను చాల అస్వస్థతలో ఉన్నాను.

దయఉంచి నాకు సాయపడండి.

ఇట్లు
మనఃపూర్వకంగా
స్నేహలతారెడ్డి.

30 జూలై 1976 : వస్తానని చెప్పిన నా కుటుంబ సభ్యులు ఎందుకని రాలేదని పదే పదే ప్రశ్నించాను. కాని సమాధానం లేదు. పడిగాపులు పడ్డాను. కళ్ళల్లో వత్తులు పెట్టుకుని దారులు కాచాను. డాక్టర్ వచ్చాడు. నేను మానసిక క్లేశంతో తీసుకుంటున్నట్టు కని పెట్టాడు—కాని క్రియ మాత్రం శూన్యం. ఐ.జి.పి. ముందు సూపరింటెండెంట్‌తో దురుసుగా వ్యవహరించానని చపి నాతో కుటుంబ సభ్యులు జరప వలసిన ఇంటర్వ్యూలను సూపరింటెండెంట్ రద్దు చేశాడని డాక్టర్ చెప్పాడు...

31 జూలై 1976 : ఆహారం తీసుకోవలసిందిగా కోరుతూ జె. హెచ్. పటేల్ నాకు రాసిన ఉత్తరాన్ని వేణుగోపాల్, నంజిగౌడ్, పాటిల్ తీసుకువచ్చారు - పతాభిని

నా వద్దకు పంపిస్తున్నట్టు చెప్పారు - పతాభి ఎప్పుడు వస్తున్నారని అడిగాను. ఆదివారం వస్తారని చెప్పారు. నిరాహారదీక్ష విరమించడానికి అంగీకరించాను.

1 ఆగస్టు 1976 : వస్తారన్న పతాభి రాలేదు - నన్ను చూడ్డానికి ఈ రోజు ఎవరూ రానేలేదు ఎవరైనా వస్తున్నారేమో చూడమని వార్డర్లను పంపించాను. కాని ఈ రోజు ఆదివారం అని వాళ్ళు చెప్పారు. అందువల్ల మీ భర్త రేపు సోమవారం వస్తారులే అని చెప్పారు.

2 ఆగస్టు 1976 : పతాభికోసం ఎదురు చూశాను. కాని రానేలేదు. నిన్న రాత్రి నుంచి నేను పచ్చిమెతుక్కూడా ముట్టుకోలేదు- మళ్ళీ కబురు పంపాను- పతాభి రేపు (మంగళవారం) వస్తాడని వాళ్ళిప్పుడు చెప్పారు. నేను ఆహారం తీసుకోడానికి నిరాకరించాను. ఇక డాక్టర్‌కు కబురు పంపేదీ లేదు: కుటుంబ సభ్యుల్ని చూడాలని కోరనే కోరను. వాళ్ళు నన్ను చంపగలరు. అందుకు నేనూ సిద్ధంగానే ఉన్నాను. వాళ్ళ ఇష్టమొచ్చినట్టు చేసుకోనివ్వండి.

3 ఆగస్టు 1976 : ఇక నాకిప్పుడు సమస్య అంతా నైతిక సమస్య – సూపరింటెండెంట్ నాపట్ల వ్యవహరించిన తీరును అతడు ఐ. జి. ముందూ, పతాభి ముందూ క్షమాపణ చెప్పుకునే వరకూ మెతుకు ముట్టేదిలేదు.

చుక్క నీళ్ళు తాగేదీలేదు. నాపట్ల సూపరింటెండ్ ప్రవర్తన గురించి విచారణ జరిపి తీరాలి.

28 ఆగస్టు 1976)

29 ఆగస్టు 1976) దారుణమైన రోజులు—

30 ఆగస్టు 1976)

అంధకార బంధురమైన అంతరాత్మలో - అంతరాత్మ కారు నల్లని చీకట్లలో ప్రతీ రోజూ తెల్లవారు జామున మూడు గంటలు అయ్యేది. విషమ ఘడియలు- ఈ విషమ ఘడియలలోనే నేను చనిపోవాలనుకున్నాను, నిజంగా ప్రాణాలు విడిచిపెట్టాలనుకున్నాను.

1 ఆగస్టు 1976 : జైలు సూపరింటెండెంట్ చాబలానీ పరమనీచుడు. మానవద్వేషి— అతడు పిరికి వాడు కూడా, పచ్చి అబద్ధాలకోరూ. అలాంటి వ్యక్తిని నేనెక్కడా చూడలేదు — వీడు దుష్టుడు, పయోముఖ విషకుంభం, చపలచిత్తుడూ—ఈ మాటలు కఠినంగా తోచవచ్చు కాని అతనివిషయంలో పరిమితమాటా అక్షరసత్యం. వీడివల్ల నేను అనేకసార్లు చావుపొలిమేర్లలో జీవించాను; గుమ్మాలు మూసుకున్న జైలుదిమ్మలగది— గదిగోడలుదాటి అడుగు ముందుకు వేయలేనిస్థితి. ఆలోచంచలేని దుస్థితి— ఆలోచనామందిరం మూతపడింది. ఆవిషమఘడియలలో నేనొక నిస్సహాయురాలిని.....

బుద్ధిపూర్వకంగా నాబాగోగులను పట్టించుకోలేదు-
ఇక్కడే నింపాదిగా శాశ్వతంగా కళ్లుమూస్తాను—
మరచిపోయిన గతకాలపు సుమధుర సుందర
గీతంలాగా మరణిస్తాను. ఇంత నగ్నంగా ఇంత
బాహాటంగా మృత్యుగృహంలోనికి వీళ్లు బలవం
తంగా నన్నెందుకు నెడుతున్నట్టు?

4 ఆగస్టు 1976 : ఈ రోజు ఎవరూరాలేదు. నిన్నరాత్రి ఒంటిగం
టకు 'ఆస్తమా' బిళ్లబీటుగా విరుచుకు పడింది.
ఒక ఇంజెక్షన్ తీసుకొన్నాను. 3 గంటలకు నిద్ర
పోయాను. 5 గంటలకు లేచాను చాలా దుర్దినం!

5 ఆగస్టు 1976 : వీపును నమిలివేసేంత నొప్పి—ఊపిరి సలపనివ్వని
ఆస్తమా — ఏం తోచక గదిలో అటుఇటు తిరుగు
తున్నాను-రెండు నిద్రమాత్రలు (కాంపోస్‌బిళ్లలు)
ఇవ్వడానికి వచ్చిన వ్యక్తితప్ప మరెవరూరాలేదు
చీకటి పడిన తర్వాత వేణుగోపాల్ వచ్చాడు-
నాడాక్టరు పేరేమిటో ప్రభుత్వం తెలుసుకోమన్న
దని చెప్పాడు-లిఖిత పూర్వకంగా ఉండేతప్ప
నేను దేనినీ నమ్మ వలచలేదు

8 ఆగష్టు 1976 : అధికారులు నన్ను ఆసుపత్రికి పంపించ నందున
నేను నిరాహారదీక్ష చేస్తున్నట్టుగా పత్రికి
ఉత్తరం రాయమని సూపరింటెండెంట్ 'మీసా'
క్రింద అరెస్టయిన స్నేహితులకు పరోక్షంగా ఆదే
సించాడు - ఎంత అసంబద్ధం మరెంత దగుల్బాజీ

తనం - ఎంతటి అబద్ధం - అవును దగుల్బాజీ
మాత్రమే అబద్ధం ఆడతాడు. ఆఖర తురుపుగా
మాత్రమే నిరాహారదీక్ష పూనాలని నేను పునఃపరిశీలించు కోవాలని 'మీసా' మిత్రులు సూచించారంటే ఆశ్చర్యంలేదు —కాని అధికారులు నాపట్ల ప్రవర్తించినతీరు వాళ్ళకుతెలియదు- 'మీసా' నిబంధనలేమిటో నాకు తెలియకుండా అధికారులు దాచి పెట్టారు-ఏమాత్రం గాలిరానిగదిలో కనీసం జైలు కాంపౌండులోకి తొంగి చూడడానికి వీలైనకిటికీ కూడా లేని గదిలో 'సి' క్లాసు ఖైదీలతో కలిపి నన్ను బంధించేఅధికారం వాళ్లకులేదు. చేయాలనుకుంటే 'మీసా' మిత్రులుఉంటున్న 'ఎ' క్లాస్ 'బి' క్లాస్ గదుల దగ్గరనే మరొక గదిని ఏర్పాటు చేయడం అధికారులకు కష్టమైన పనికాదు- నాకా అధికారంలేదు-ఇక్కడ నాకు మాటామంతీ చెప్పుకొనే మారుమనిషి తోడెవరూ లేరు - అటు ఇటు నాలుగడుగులు వేయడానికి వీలులేదు—మంచి గాలి లేదు—ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపే అవకాశమూ లేదు-'మీసా' నిబంధనలు అంత కఠినంగా లేవనీ, సరసంగానే ఉన్నాయని నాకుతెలుసు-కాని ఈ సూపరింటెండెంట్ ఖర్చులు కలసిరావాలనో లేదా నను రాసి రంపానపెట్టాలనో ఈ పన్నుగడ పన్నాడు. నిజానికి ఇతడు, డిటెన్యూగా నాహక్కులేమిటో నేను తెలుసుకోకుండా బుద్ధిపూర్వకంగా

అడ్డుకున్నాడు – అలాననున్ను అంధకారంలో ఉంచ
గల్గితేనే నన్ను వేధించుకుతిన గలననుకొన్నాడు
నన్ను 'మీసా' మిత్రులలో కలిపి ఉంచినట్టయితే
తన ఆటలేమీ సాగవని అతనికి తెలుసు – ఈ
మిత్రులతో ప్రతివక్కరూ పెద్దమనిషే. వాళ్లు
నన్ను బాగా చూసుకొని కాపాడు కుంటారు-
నేను ఒంటరితనమూ అనుభవించేదాన్ని కాదు. కాని
అతడికితెలుసు వీళ్లంతా నా బాగోగులు చూస్తారని
కాబట్టి అతగాడు నన్నుకావాలనే ఈ ఒంటికొట్లో
నిర్బంధించి, వేధించుకు తినడానికిగాను ఉన్మాదిగా
మారాలి. ఓ: దేవా: ప్రతిరోజు నిద్రమేల్కొ
డానికే నేను భీతిల్లిపోయాను ఏరోజుసు ఏకొత్త
పద్ధతిలో నన్ను చిత్రహింస పెడతాడోనని:
ఐ జి.పి. (జైళ్ళ ఉన్నతాధికారి)కి రాసిన ఉత్త
రాన్నివచ్చి తీసుకుపొమ్మని జైలర్ పటేల్‌కు కబురు
పంపాను. జైలర్ వస్తే నానుంచి లెటర్ అందుకు
న్నట్టు సంతకం పెట్టవలసి వస్తోంది. .....
పటెల్ వచ్చాడు. ఉత్తరం ఇచ్చి నావద్ద ఉన్న నక
లు పైన సంతకం పెట్టమన్నాను. ...వెళ్లి అడిగి వ
స్తానన్నాడు ... తిరిగి వచ్చాడు. ... అసలు నేను
రాసిన ఉత్తరాలు వేటినీ పంపని మాట నిజమేనని
చెప్పాడు.

7 ఆగస్టు 1976) : నిన్న రాత్రి మళ్లా ఆస్తమా విరుచుకుపడింది.దుర్భ
ర మైనరోజు ... డాక్టర్ ప్రతిరోజు వస్తున్నాడు
అతమ చాల మంచివాడు. ఇంకా ఐ.జి.పి.రాలేదు

8 ఆగస్టు 1976 : రాత్రంతా ఆస్తమా పీడించింది- క్షణంకూడా విశ్రాంతిలేదు. నావిషయం అటోఇటో తేల్చుగాక అని దైవాన్ని ప్రార్థిస్తున్నాను.

9 ఆగస్టు 1976 : దగ్గుతెరలు పీడిస్తున్నాయి- నిద్ర లేకపోవడం కంటే మందులే నా ప్రాణం తీస్తున్నాయి.

10 ఆగస్టు 1976 : మళ్ళీరాత్రి దగ్గు ప్రారంభమైంది- మళ్ళీ ట్యూబులు మంటలు...కళపెళ పెడుతోంది...కోణార్క్, నందా, పఠాభి నన్ను చూడ్డానికి వచ్చారు. చాలా ఆనందంగా ఉంది. అయినా కడు అస్వస్థంగా ఉన్నాను.

12 ఆగస్టు 1976 : మళ్ళీరాత్రి పెద్దపెట్టున ఆస్తమా విరుచుకుపడింది. మందులనేనే వేసు కొన్నాను – కళ్లు బయర్లు కమ్మాయి-దగ్గుతెరలు వచ్చి తెమడలు కక్కాను.

13 ఆగస్టు 1976 : పాడురాత్రి...దారుణంగా దగ్గు ... సూపరింటెం డెంట్‌తోకలిసి ఐ. జి. పి. వచ్చారు. లోపలికి రండి అన్నాను నేను జీవచ్ఛవంగా ఉన్న సమయంలో మీరొచ్చారని ఆయనకి చెప్పాను. "లేదండిలేదు, పనివత్తిళ్లలో ఉన్నాను" అంటూ ఏవోచెప్పారాయన. అయ్యా! ఈ దుస్థితికి మీ సూపరింటెండెంటే కారకుడన్నాను – అప్పుడు సూపరింటెండ్‌ను ఐ జి. అక్కడి నుండి పంపి వేశాడు.

14 ఆగస్టు 1976 : మానసికంగా డస్సిపోయి దారుణంగా కుంగి పోయాను. కనీసం ఈ క్షణంలోనైనా ఐ. జి. పి.

శ్రద్ధ తీసుకోవాలి. లేకపోతే నేను ప్రభుత్వానికి విన్నవించు కోవలసి వస్తుంది.

16 ఆగస్టు 1976 : జబ్బు పడ్డాను. నేనెలాఉన్నానని అడగడానికి అంతకు ముందు పటెల్ వచ్చాడు. తర్వాత ఆక స్మాత్తుగా కల్యాణమ్మతోను, ఓ గెడ్డపు పోలీసు తోనూ కలిసి సూపరింటెండెంట్ వచ్చాడు. నావైపు చూశాడు –నేనేమీ చెప్పకపోయేసరికి ఫ్యాన్‌వైపు చూశాడు - "ఎలాఉన్నావు" అని అడిగాడు. మధ్యలో నేను జోక్యం చేసుకొని మర్యాదగా చెప్పాను "మిస్టర్ చాబలానీ: ఐ.జి.పి. గానీ మరో సాక్షిగానీలేకుండ మీరు (జైళ్లఉన్నతాధికారి) నాతో మాట్లాడకండి. మళ్లీ మీరేదైనా నన్ను అమర్యా దగా మాట్లాడినట్లు ఆరోపించగలరు". అదిసరే గానీ-నీవు నాతో మాట్లాడవద్దు నేను నీతో మాట్లా డను" ఆన్నాడు సూపరింటెండెంట్. నేనతనితో మట్లాడక పోయినా, అతడు నాతో మాట్లాడక పోయినా నష్టమేమీలేదు. అసలు సంగతేమంటే - అతనెప్పుడూ మాట్లాడడు కానీ నావెనకాతల దారుణమైన పనులు మాత్రం చేస్తుంటాడు. అతడు "ఎలాఉన్నావు" అని నన్నడగడంలో దయగాని, నమ్రతగాని, చిరునవ్వుగానీ కనపించలేదు. ఆహం కారం మాత్రమే కనిపించింది. ఎంతకుట్ర కూహకం మూర్తీభవించిన వ్యక్తి ఇతడు: ఐ.జి.పి. ముందు మాత్రం ఇతడి కాళ్లు వణకి పోతాయి. తొట్రుపడ

తాడు. జడుపు. వంగి వంగి వంకదణ్ణాలు-ఈ
మాటలు చాలవు. వాడంటేనే నాకు ఏవగింపు.
అందుకే నాదృష్టిలో అతడొక చీడపురుగు.

19 ఆగస్టు 1976 : ఈ రోజు ప్రతివారికీ శాంతి...హెడ్ వార్డెన్‌లేడు
నా అంతరాత్మ మాత్రం క్షోభిస్తోంది, తపిస్తోంది-
నా కొడుకును చూసుకోవాలి– ఈఆఖరి రోజులలో
నైనా బిడ్డను చూచుకోవాలి, వాడితో మాట్లాడాలి
ఎన్నోచెప్పుకోవాలి ... నా బిడ్డ దూరదేశం వెళ్ళి
పోతున్నాడు. ఈ సారి మరోమనిషిని కలుసుకుం
టాను. అతనిలో నాబిడ్డకోసం వెదుకులాడాలి.
ఎలా ఉంటుందో? మళ్ళీబిడ్డను ఎప్పుడు చూస్తాను?
అబ్బా! గుండెబాధ దుర్లభంగా ఉంది. ఎందుకని?

20 ఆగస్టు 1976 : 12వ తేదీన ఐ. జి. పి. వచ్చి వెళ్ళినతర్వాత
ఒక్కరుకూడా నన్ను చూడడానికి రాలేదు– నా
తరఫున ఐ. జి. శ్రద్ధ తీసుకొని న్యాయం చేస్తా
డను కొన్నాను. కాని ఇంతవరకూ ఏమీచేయలేదు.
ఈ రోజున బి. రెడ్డిగారు చెప్పారు, 'మీసా'
అంటే ఏమిటో స్పష్టంగా చెప్పారు. నేనూ,
ఎం. ఎస్. అప్పారావుగారూ 'మీసా' కిందకు
రామట! అయితేమరి మమ్మల్ని ఇక్కడెందుకు
అట్టిపెట్టారు? అవును ఈవిషయం తేల్చుకోవాలి
ప్రభుత్వంనుంచి సమాధానం ఆశిస్తున్నాను

ఈ ప్రపంచంలో ఎవరికీ దయలేదు, ఆర్ద్రతలేదు
(చివరికి నా కుటుంబానికి కూడా) కోణార్క-

ఆమెరికా వెళ్ళి పోతున్నాడు. నాతప్పిదం ఏమీ లేకుండానే నన్నిలా బహిష్కరించారు. నేనొక తిరస్కృతిని- సాయంత్రం అంతా వస్తారేమోనని ఎదురు చూశాను. కుటుంబ సభ్యులు ఎందుకు రాలేదు? ఎందుకని? ఎందుకనిరాలేదు?

23 ఆగస్టు 1976 : కోణార్క్, నందా, పతాభి, విద్యా వచ్చారు. అయితే అరగంట మాత్రమే గడిపారు. జీవిత కాలంలో పెంచి పోషించుకున్న ప్రేమామృతాన్ని అందించడానికీ పుచ్చుకోడానికీ ఎవరికైనా అరగంట వ్యవధి సరిపోతుందా?

24 ఆగస్టు 1976 ; ఈ రోజు నన్ను చూడడానికి మా వాళ్ళు ఐ.జి.పి. నుంచి ప్రత్యేకానుమతి పొందారు. అయినా వారు రాలేకపోయారు. నా కొడుకుని చూడలేక పోయాను. నా బిడ్డ! ఓ! దేవా! చాబలానీని ఎన్ని విధాల తిట్టిపోసినా చాలదు. వాడొక దుష్టుడు, రాక్షసి. ఇంతకు ముందెన్నడూ జీవితంలో నే నింతగా మరొక వ్యక్తిని చూషించలేదు!

25 ఆగస్టు 1976 ; వెళ్ళిపోయాడు నా బిడ్డ కోణార్క్ ఈ తెల్లవారు జామునే అమెరికా వెళ్ళిపోయాడు. వాడిని దేవుడు సదా రక్షించుగాక!

26 ఆగస్టు 1976 : దారుణం.

27 ఆగస్టు 1976 : అబ్బా! దుర్భరం!

28 ఆగస్టు 1976 : ఐ.జి వచ్చారు. వాసనగొడుతున్న పప్పు, ఉడక
బెట్టిన పల్లీలు, కారట్లు... ఏదో తింటూ బాధను
మరచిపోవడానికి ప్రయత్నిస్తున్నా...కాని ఎంతో
కాలం బాధను ఓర్చుకోలేను . ...

— X —

మానవ హక్కులు అంటే...

"న్యాయం కలగ చేయాలని కోరే హక్కును ఎవరికీ విక్రయించకూడదు, తిరస్కరించకూడదు, ఆ హక్కును సాధించి పెట్టడంలో ఆలస్యమూ చేయ కూడదు"

— మాగ్నాకార్టా

★ ★ ★

"ప్రభుత్వ ఆదర్శంగానీ లక్ష్యంగానీ- హేతువాద జీవులుగా ఉండవలసిన మానవులను పశువులుగానో, లేదా కీలు బొమ్మలుగానోమార్చడంకాదు; పౌరులు తమ మనస్సులను పెంచుకునేటట్టూ భద్రత సాధించుకునేటట్టూ ప్రభుత్వం తోడ్పడాలి. మానవుల హేతు దృష్టికి సంకెళ్ళు వేయకుండా పెంచి పోషిం చాలి"

— స్పినోజా

★ ★ ★

"జైలులో ఖైదీలను ఆసుపత్రిలోని రోగుల మాదిరిగా ప్రభుత్వాలుచూడాలి; అసలు జైళ్ళనేవి అచ్చం ఆసుపత్రు లుగా మాత్రమే ఉండాలి."

— గాంధీజీ

...ఏంటి అన్నయ్యా పిలుపు

ఏంటి రెండుసార్లు అంటున్నా ''
,చిటికెలేదుంటకడి కిరీటం చన్నదేమో
చెన్నదేమో అ ,చిరాకేదుంటి శ్రీవారి
బండి ఆయ్యరంటి కొంపట్టుడ దిండిక
''చిటికె

ధ్వన్యాగాడు —

★ ★ ★

-ఏగాంట్లకెలి ఏగాంట్లరటి ఫైతడిమే''
రరీఁడదేటంక గాయిడ్రోటి చాడుతూడే
యిటే చాత ,ఏదాయిడ్రెయిడ చూంట్రెటాడ
యిరోడే;చూంటర్రైరాడంఏదాయిడ్రెయిడ
ాయిటేడెయిడుండ చూంట్రయిడ చటి
ంట్రతడిమే ాయిటేడెయిడుంటిాచ్ఛ టెచ్చ
కిడ్డిర్ర చూడే అడ్రెటాడ .తిాంట్రటోట
ంటోట దిండ ాంటెయిండే ధ్రరిందు
''చిాంట

ాకోట్రీ —

★ ★ ★

ఏంత్రడియిలు యిందీ ''రియక్షి''
;తిాంటియిట్రాలయిచ్ఛ గారిదిాండ చమిఏంత
త్రడియిలు ంట్రియిలు చదేంట్రకక్షి యిలు
''.తిాంటు చేంత్రాయిచ్ఛ గాయి

ప్రిధంగ —

ఈ విధంగా స్నేహలత ఆరోగ్యం రోజు రోజుకీ మరింతగా క్షీణించిపోయింది. 'ఆస్తమా' దాదాపు అనుక్షణం వెంటాడుతూనే ఉంది. తనకు ప్రత్యేకించి పర్సనల్ డాక్టర్ అంటూ లేడు. బలమైన మందేగాని ఆరోగ్యాన్ని క్షీణింపజేసే కార్టిసాన్ ఇచ్చారు. తాను బలహీనపడుతున్నాననీ, ఛాతీకి ఎడమవైపున నొప్పిగా ఉందనీ, కళ్ళు తిరిగిపోతున్నాయనీ ఆమె డైరీలోరాసుకుంది. ఆమెకు రెండుసార్లు తీవ్రంగా నరాలు పీక్కుపోవడం, పోట్లురావడం జరిగింది- ఈ విషయాలుకూడా ఆమె డైరీలో రాసుకుంది. దీన్నిబట్టి ఈ పోట్లు గుండెపోట్లుగా భావించవలసి వస్తుంది.

చివరికి ఆమె పరిస్థితి విషమించిందని అంగీకరించక తప్పదు. ఆమెను నర్సింగ్ హోమ్‌కు తరలించవచ్చునని మొదట్లో జైలుఅధికారులు చెప్పారు. కాని ఆమె మృత్యువును సమీపిస్తున్నదని భావించి కొత్త నిర్ణయానికి వచ్చారు. ఆఖరి రోజులలో పెరోల్‌పైన ఇంటికి పంపించారు.

కుటుంబ సభ్యులు జైలు వద్దకు వెడితే, వారివెంట వెళ్ళడానికి స్నేహలత నిరాకరించింది. తనకు కావలసింది. పూర్తి విడుదలకాని, పెరోల్‌పైన విడుదల కాదని ఆమాయకంగా ఆమె కోరింది. కుటుంబ సభ్యులు అతి కష్టంమీద ఒప్పించి తీసుకుపోయారు.

స్నేహలతను పెరోల్‌పైనగానీ, పూర్తిగాకాని విడుదల చేయించుకోవాలని, డాక్టర్‌కు చూపించాలనీ కుటుంబ సభ్యులు అధికారుల వద్దకు రాయబారాలు సాగిస్తూనే వచ్చారు. ఇప్పటికి తమ కృషి ఫలించదని వారు నమ్మారు అయితే నాటికీ నేటికీ స్నేహలత వైద్య చరిత్ర (మెడికల్ హిస్టరీ) మాత్రం వెల్లడి కాలేదు. ఆమె ఎంత ఆనారోగ్యంగా ఉన్నారో ఎవరూ కుటుంబానికి చెప్పలేదు. ఆమె గుండెకాయ దెబ్బతిన్నదనీ చెప్పలేదు. తన బాధ గురించి స్నేహలత కూడా కొంచమేచెప్పింది.

ఇంటికి తరలి వచ్చినప్పటి ఈ మధుర క్షణాలను కాస్తా కారు చీకటి గదిలోని ఆ పీడ కలలను ఏకరువుపెట్టి విషపూరితం చేయడం స్నేహలతకు సుతరామూ ఇష్టంలేదు. తాననుభవించిన భయానదృశ్యాలు చిత్రహింసల గురించి, ఏకాంతవాసంలో గడపిన ఆ ఆందోళనా ఘడియల గురించీ. జైలులో ఒంటరి దీర్ఘ రాత్రుల గురించీ మాట్లాడడానికి ఆమె నిరాకరించింది. ఆమె బాధపడిందెల్లా ఆజైలులోని మహిళా నేరస్థుల గురించీ, ప్రధానంగా వేశ్యల గురించీ. జైలులో ఉన్నప్పుడు ఆమె ఈ మహిళలకు పాటలు నేర్పింది. ఆటలు నేర్పింది, వాళ్ళ విశ్వాసం చూరగొన్నది. వాళ్ళ పరిస్థితిని మెరుగుపరచేందుకు జైలు అధికారులతో పోరాడింది. స్నేహలత ఎంత వరకూ తనను గురించి కాకుండా, జైలులో ఇంకా మగ్గుతున్న వాళ్ళ గురించి ఏం చేయాలో అందరూ ఆలోచించాలని కోరింది. అప్పటి కింకా ఆమె వ్యక్తిగతంగా అనుభవించిన పీడ కలల ప్రభావం నుంచే పూర్తిగా తేరుకోలేదు. పెరోల్‌పైన విడుగలైన వచ్చిన కొద్ది రోజుల పాటు మాత్రమే ఆమె కుటుంబ జీవితపు ఆనందాన్నీ స్వేచ్ఛనూ అనుభవించ గలిగింది.

రోజులు కడచిపోతున్నాయి. పెరోల్ వ్యవధి ముగియ వచ్చింది. పెరోల్ పొడిగించాలన్న విజ్ఞాపనలకు విలువలేకపోయింది. ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి సమాధానాలు రాలేదు. మళ్ళీ స్నేహలత జైలుకు పోవడానికి సిద్ధమవుతూంది. మరొక వైపున క్రమంగా ఆమె మానసికంగా కుంగిపోతోంది. పాత బాధలూ పీడ కలలూ మళ్ళీ వెన్నంటాయి. ఆ శారీరక బాధలూ ఆ విషాద చ్ఛాయలూ ఆమె కళ్ళల్లో ఇంకా కదలాడుతూనే కనిపించాయి.

పెరోల్ కాలం కాస్తా ముగిసింది. అదే ఆఖరి రోజు, జైలుకు వెళ్ళవలసిన రోజు రానే వచ్చింది శుభ వార్త. అప్పుడే విడుదలయిన ఒక 'మీసా' ఖైదీ వచ్చి మీరు కూడా పూర్తిగా విడుదలయ్యారని చెప్పాడు.

తొమ్మిది మాసాల జైలు జీవితంలో స్నేహలత పూర్తిగా స్వేచ్ఛ ననుభవించడం.. అదే మొదటిసారి. తనకు లభించిన సంపూర్ణస్వేచ్ఛల్లో అనుక్షణం స్వేచ్ఛా విహంగంలా అనుభవించింది. తానేమేమి పనులు చేయాలో అన్నిటా తానే ప్రత్యక్ష మయింది. ఆమె ఆనంద ఘడియలనూ సంతోష సమయాలనూ కుటుంబ సభ్యులంతా అలా మహదానందంగా చూస్తూ గడిపారు; ఆ రోజు స్నేహలత అనుభవిస్తున్న పట్టరాని సంతోషంలో కుటుంబంలోని యాన్మంది హానగానాం తేలానాం. కాని స్నేహలత గుండె జబ్బు రోగి అని ఎవరికీ తెలియదు! అందువల్ల హుషారుగా ఆమె చొరవతో చేస్తున్న పనిపాట్లను ఆదుపు చేయాలన్న ఆలోచన వాళ్ళకి రానేలేదు, విరుదలయిన అయిదు రోజులకే స్నేహకు బిళ్ళబీటుగా గుండెపోటు వచ్చింది.

అది 1977 జనవరి 20 వ తేదీ. స్నేహ శాశ్వతంగా కళ్ళు మూసింది.

అనుబంధము - 1

స్నేహలత పెరోల్ పై విడుదలయిన తర్వాత జైలులో 'సి' క్లాసు మహిళా ఖైదీల పరిస్థితి గురించి బాగా ఆందోళన వ్యక్తం చేశారు. తనను కలుసుకోడానికి వచ్చిన వాళ్ళందరితో ఆమె జైలులో తాను పడిన బాధల గురించికంటే ఈ మహిళా ఖైదీల గురించే చెప్పేవారు. ఈ అదృష్ట హీనుల గురించీ, పతితల గురించీ గ్రంథం రాయాలని స్నేహ ఉద్దేశించింది కాని ఆ పని చేయకుండానే ఆమె చనిపోయింది. సహ ఖైదీల గురించి ఆమె జైలులో ఉండగా రాసిన విషయాలు కేవలం రేఖామాత్రంగానే ఉన్నాయి. అయినా ఆమె రాసుకున్న విశేషాలు సెంట్రల్ జైలులోని వారి పరిస్థితుల గురించి క్లుప్తంగా తెలుసుకోడానికైనా ఉపకరిస్తాయి. ఆమె రచనలోని కొన్ని భాగాలు ఇస్తున్నాం:

1. తేదీలేదు.

దారుణ పరిస్థితులలో ఉన్న ఈ అమాయకులూ బెదరింపులకు తేలికగా లొంగిపోయే ఈ మహిళా ఖైదీల గాథలు వింటూంటే నాకూ, ఎం. ఎస్. గారికీ జరిగిన అన్యాయంపట్ల నాలో చెలరేగిన క్రోధం, బాధా అణగారిపోయింది. ఈ మహిళలను అదరగొట్టిందీ బెదరగొట్టి లోబరచుకున్నదీ వారిని ఉపయోగించుకున్న పురుషులే కాదు, పోలీసులూ వారి చట్టాలూ, వీటి ఆధారంగా భీతిల్లగొట్టి, శిక్షలు వేసిన వాళ్ళూ. వాళ్ళు గాథలు వినడానికీ, విని భరించడానికీ గుండె చెరువు కావలసిందే.

2. తేదీలేదు.

నూర్జహాన్ అనే ఖైదీ వయస్సు 21 ఏళ్ళు. ఆమెకు నాలుగేళ్ళ పాప ఉంది. ఆమె తమ్ముడి వయస్సు 12 ఏళ్ళు వీళ్ళిద్దరినీ తీసుకుని

ఆమె సినిమాకు వెళ్ళింది పోలీసు స్టేషన్‌కు రావలసిందిగా ఆవిడను పోలీసులు కోరారు. "ఎందుకు" అని అడిగింది. రానని చెప్పింది. నువ్వు అడుక్కుంటున్నావని చెప్పి 'రా' అన్నారు పోలీసులు. అదంతా పచ్చి అబద్ధం అన్నదామె. అంతే- ఆవిడను వెంటనే పోలీస్ వ్యాన్ ఎక్కించారు. రు. 150 లు ఇవ్వమని వత్తిడి చేశారు. తన వద్ద రూ.25 మాత్రమే ఉన్నాయని ఆమె చెప్పింది. సరే కోర్టుకు పదమన్నారు. కేసు నమోదు చేశారు. ఒకసారి కోర్టుకు ఈడ్చిన తర్వాత వాళ్ళనలా ముద్ర వేస్తారు. లేదూ అలా నడిచిపోతూంటేనో లేక సినీమాకో వెడుతూండగానో లేదా మరెక్కడ చూచినా ఇలా పట్టుకుని పోలీసులు పిడిస్తూంటారు.

5. జులేకా అన్న ఆవిడకు 24 ఏళ్ళు. తల్లి ఉంది. అయినా తండ్రి మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. తల్లిని అతను కొడుతూంటాడు మని షిగా చూడడు. సవతితల్లి ఒక రాక్షసి. అందువల్ల అసలు తల్లి పారి పోయి బెంగుళూరు వచ్చింది. అక్కడొక వ్యక్తిని ఆశ్రయించింది. అతడి వడకు ఉంచుకున్నాడు. జులేకా అమ్మమ్మ (అసలు తల్లి తల్లి) గడవక బెంగుళూరులో ఉంటున్న కూతురు వద్దకు చేరింది. ఆమె రోగిష్టి. పని చేయలేదు. కనక గత ఏడేళ్ళ నుంచీ కూతురు వద్దనే కాలం గడుపు తోంది. జులేకా తల్లి మాత్రం తనకూ, తన తల్లికీ ఏదో అడుక్కున్న సంపాదనతో పొట్ట గడుపుకుంటున్నారు. ఇలా జీవిస్తుండగా ఒక రోజున పోలీసుల కంటబడింది. రాజాజీనగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకుపోయారు. అక్కడ ఆమెను పోలీసులు బాదారు, డబ్బు ఇవ్వమని అడిగారు. తన వద్ద పైసా కూడా లేదని చెప్పింది అప్పుడు జైలులోకితోసారు. నేనున్న ఈ జైలులోనే ఆమె నెల రోజులుగా ఉంటోంది.

గమనిక ఇక్కడొక "పాముల బిలం" (స్నేక్ పిట్) ఉంది ఇందులో చాల మంది ఇతర ఖైదీలు కూడా ఉన్నారు. వీళ్ళను స్నేహితు

లుగా మార్చుకుంది స్నేహలత. వీళ్ళ గాథలు ఎన్నడూ వినగల యోగ్యత మనబోటి వాళ్ళకు లేదు. ఈ "బిలం" లో వేశ్యలు ఉన్నారు, హంతకులు ఉన్నారు, కేరక్టులని చెప్పే ఇతర రకాల ఖైదీలూ ఉన్నారు. జైలులో వీళ్ళ పరిస్థితుల గురించి స్నేహలత ఇలా అంటుంది :

4. "బెంగుళూరు సెంట్రల్ జైలులో మగ్గుతున్న మహిళలను అమానుషంగా చూస్తున్నారు. సెంట్రల్ జైలులోని పురుష ఖైదీలపట్ల కనబరచే శ్రద్ధ స్త్రీ ఖైదీలపట్ల చూపడం లేదు.

(అ) స్త్రీ ఖైదీలందరూ ఏ భోజనస మయంలోనో తప్ప పొద్దస్త మానమూ రాగి, బియ్యం చెరిగి పెట్టడంతోనే సరిపోతుంది. మిగతా వ్యవధిలో ఏవో సరకులు అటూ ఇటూ మోస్తుండాలి, గదులు కడుగు తూండాలి, ఊడుస్తూండాలి, అంతే మరొక వ్యాపకమేలేదు.

(అ) వాళ్లకు ఇస్తున్న ఆహారం అనారోగ్యకరంగా ఉంది. గొడ్లు ముట్టవు ఆహారం - వెరైటీలేదు, వాళ్లుతినేది వట్టి పిండి పదార్థాలే గాని మాంసాకృత్తులున్న ఆహారానికే నోచుకోలేదు; ఖనిజాలున్న పదార్థాలు లేవు, పండ్లు లేవు చివరికి ఆకు కూరలుకూడా లేవు. ఇక తీపి పదార్థాల సంగతి అడక్కండి. కాఫీగానీ టీగానీ మచ్చుకైనా లేదు కేవలంగంజి ఇస్తారు. గంజి మంచిదే కాని మళ్లీఅదిన్ని ప్రధానంగా పిండి పదారమే.

(ఇ) రోజుకు ఎనోకొన్ని నిర్ణిత సమయాల్లో స్త్రీలు మంచినిళ్లు తెచ్చుకోవాలి, స్నానాలు వగైరా పూర్తి చేసుకోవాలి. ఈ జైలులో ఆసలు పంపులు ఎందుకు పెట్టలేదు? బెంగుళూరు సిటిలో నీటికొరతలేదు. ఉందామరి? పైగా స్నానాలకూ. తాగడానికీ బావినీరు ఇస్తున్నారు. ఈ బావినీటిపల్లనే నాకు దురదపట్టుకుంది.

(ఈ) ఈ నరకంనుంచి కాస్త అలా బయటతిరగడానికి ఈ మహిళా ఖైదీలకు అనుమతివ్వరు. ఇక్కడొక చెట్టుగానీ ఇంత పచ్చని బయలుగానీ లేదు. జైలుఆవరణలోనే, తోటలోనే వీళ్లను ఎందుకు తిరగనివ్వకూడదు? 20వ శతాబ్దంలోకూడా స్త్రీలను పురుషులకంటే హీనంగా చూడవలసిందేనా? వాళ్లు మానవులు కారా?

(ఉ) మానసిక ఉల్లాసానికి వీలైనవేర్పాట్లు ఏవీలేవు. సినిమాలూ లేవు, సంగీత కచేరీలూ లేవు వృత్తివిద్యలూ లేవు, భాషాబోధా లేదు - అన్నీ శూన్యం వీళ్ళను జంతువులుగా చూస్తున్నారు. ఆయా నిర్ణీతసమయాలలో గొడ్లను మందలా బయటకు తోయడం, మళ్ళీ లోపలికి తోలడం: వీళ్ళకి ఆరుబయలు అంటే అర్థం ఓఇరుకైన సిమెంటు కాంపౌండు. అది వాళ్లుండే సెల్ముందు 10 అడుగుల వెడల్పు ఉంటుంది. అంతే ...

మహిళా ఖైదీరాగానే అందరిముందూ ఆవిడను వస్త్రాపహరణంచేసి నగ్నంగానిలబెడతారు. ఒక మనిషికి శిక్షవేస్తే అది పురుషుడయ్యేది, స్త్రీ అయ్యేదిఅదే చాలుకదా: కాని మానవుని శరీరక విలువను అంతగా దిగజార్చినన్యాన పరాచాలా? ఈ ఉన్మాదపు చేష్టలకు బాధ్యులెవరు? బుద్ధి తెలివీఉన్న జైళ్ల సూపరింటెండెంట్లూ, ఐ,జి.పి.లూ జైళ్ల పరిస్థితులను మెరుగు పరచడానికి కృషి చేయడంతప్పా? ఈ ప్రపంచంలో పుట్టి పెరుగుతున్న ప్రతి మానవుని జీవితానికి అర్థంఏమిటి? లక్ష్యంఏమిటి? ఇప్పటిస్థితిని మించి మానవజాతి ఔన్నత్యాన్ని పెంచడమే ఈలక్ష్యం కాదా? ఈ మానవుడు ఏరంగంలో ఉన్నా ఏవృత్తిలోఉన్నా మనకు నిమిత్తంలేదు. కాని అతని ఆక్ష్యం మాత్రం మానవుని మనోభావాలనూ ఆలోచనలనూ ఉన్నత స్థాయికి తీసుకు పోవడంగా ఉండాలి.

(5) 9 జూన్ 1976

కనీసం నేనిక్కడ కొంతైనాసాధించాను. అంతకుముందు మహిళా ఖైదీలను జైలు ఆధికారులు దారుణంగా కొట్టేవారు. నేనున్నప్పుడు అలా జరిగిన సందర్భాలలో జోక్యం చేసుకొని ఆ దారుణ కృత్యాలను కొన్నింటిని నివారించాను. వాళ్లకిచ్చే ఆహార ప్రమాణాలు కొంచెం పెరిగాయి. నీటి సరఫరా పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది గాని పైపులు పెడతామని హామీ ఇచ్చారు ఆధికారులు. కొంత మెరుగు. అన్నింటికంటె ప్రధాన విషయం. మహిళాఖైదీలలో భీతావహ స్థితిని కొంతవరకు తొలగించ గలిగాను.

ఇప్పుడు వాళ్ళు ఇంతకుముందు మాదిరిగా పొద్దస్తమానమూ గాకుండా ఒకపూటమాత్రమే బియ్యం, రాగి బాగు చేస్తున్నారు. వాళ్ళను ఆటలకు ప్రోత్సహించాను. అలా వాళ్లు సాయంత్రంపూట స్వేచ్ఛగా ఉండేవాళ్లు, బాగా ఆడుకునేవాళ్లు మహిళా ఖైదీల ఆహారపరిస్థితి కొంత మెరుగయ్యేవరకూ నేను తొమ్మిదిరోజులు నిరాహారదీక్ష పట్టాను.

గమనిక: జైలులో మహిళా ఖైదీలకు చదవడమూ రాయనూ నేర్పడానికి స్నేహలత ప్రయత్నించింది. వాళ్లకు నాటక పోటీలు నిర్వహించింది. ఆమె ఆందోళన చేసిన సమస్యలలో పేర్కొనదగిన ఒక సన్నివేశం ఉంది: ఖైదీలలో ఒకావిడ గర్భిణీ స్త్రీ. ఆమెను సకాలంలో ఆసుపత్రిలో చేర్పించాలని అధికారులను స్నేహలత కోరింది. కాని అప్పుడే చేర్పించనక్కరలేదని జైలు అధికారులు వాదించారు. కాని ఆ నిండుచూలాలు జైలులోనే ప్రసవించింది. ప్రసవం కష్టమైపోయింది. రక్తస్రావంఆధికమై అమె చనిపోయే ప్రమాదం ఏర్పడింది ఆస్పత్రికి తరలించ వలసినదిగా

స్నేహలత మళ్ళీ ఆధికారులకు విజ్ఞప్తి చేసింది. చివరికి తల్లినీ బిడ్డనూ ఆసుపత్రికి చేర్చారు. ఆ తల్లీబిడ్డను కొన్నిరోజులతర్వాత తిరిగి జైలుకు తీసుకువచ్చారు. వాళ్లను ప్రత్యేక గదిలో ఉంచడం అవసరమని స్నేహలత మరొకసారి అధికారులతో మొత్తుకోవలిసి వచ్చింది. ఆంటురోగాలతో తీసుకుంటున్న కొందరు స్త్రీలుకూడా నివసిస్తున్న ఏకాంతపు గదిలో కొత్తశిశువును ఆట్టిపెట్టకూడదని చెప్పింది. సొంత డబ్బులు వెచ్చించి ఆ పసిబిడ్డకు పాలపొడి తెప్పించింది స్నేహలత. కాని దాన్ని కాస్తా వార్డర్ అడ్డగించి లాక్కున్నాడు. అదేమంటే "ఇలాంటి ఖైదీలపట్ల ఇంత మంచి తగదు" అన్నాడు. అసలు రహస్యం స్నేహలతకు తర్వాతగాని తెలిసిరాలేదు - తాను ఏ ఖైదీ సమస్యపై ఆందోళన చేసినా ఆ ఖైదీని ఆ మరునాటి నుంచీ అధికారులు హింసించేవారు. అలా వాళ్లు స్నేహలతకు గుణపాఠం చెప్పేవారు:

జైలులో వార్డర్ దేరాజ్యం. మహిళాఖైదీలను హింసించి భయపెట్టే వాడు. ముఖ్యంగా తనకు ఎదురు చెప్పినవాళ్ళను మరీహింసించేవాడు సహఖైదీలపట్ల మహిళా వార్డర్ ఎలావ్యవహరించిందీ పరిచారణ జరిపించేందుకు స్నేహలతప్రయత్నించారు.ఫలితం ఎమిటో ఆమెమాటల్లోనేవిందాం:

7 సెప్టెంబర్ 1976

హెడ్ వార్డర్ 'సోఫియా' తిరిగి వచ్చింది ... విచిత్రమైన వ్యక్తి, ఇతరవార్డర్లపట్ల అవిడ ఎన్నడూ మంచిగా మెసలు కోదు ...

8 సెప్టెంబరు 1976 :

'సోఫియా' చాలవిచిత్రంగా వ్యవహరిస్తోంది ... ఓదేవా! ఏవిటలా ఆ గదివద్ద పెడబొబ్బలు? ఆవిడను గదిలోకి రావద్దని చెబుతున్నారు—

యువమహిళా ఖైదీలను చూచి అరుస్తోంది. మర్యాదగా చెప్పాలంటే- ఏవిటీ హెడ్‌వార్డర్ ఏమైనా పిచ్చిదా? యువతులైన ఇద్దరుస్త్రీలు ఏడుస్తూ నావద్దకు పచ్చారు ... ఈ హెడ్ వార్డర్‌ను ఏంచేయాలి? దేశాయిగారికి నేను ఉత్తరంరాస్తే మంచిదేమో ఆ హెడ్‌వార్డర్‌తో మాట్లాడమని. హెడ్ వార్డర్ ఇప్పుడు తన అసలురంగు బయటపెట్టుకుంటోంది ... ఎందుకని ఆవిడలా ఖైదీలపట్ల దురుసుగానూ పగతోనూ వ్యవహరిస్తోంది? దేశాయ్‌కి ఉత్తరం రాశాను...

9 సెప్టెంబర్ 1976 :

రాత్రల్లా అరుపులూ, పెడబొబ్బలూ, బెదరింపులూ. ఇద్దరు ఖైదీలను పడేసిబాదారు. ఒక ఖైదీతలను గోడకేసి గుద్దారు. మరొకరి తలపైన కర్రతో బాదారు. ఆఖైదీలిద్దరికీ ఇంతింత బొప్పిలుకట్టాయి. ఈ హెడ్ వార్డర్‌కు ఏమొచ్చింది ఇలా ప్రవర్తించింది? అనుకూలమైనవాళ్ళను తప్ప మిగతా వాళ్లందరినీ బెదరించడం...

10 సెప్టెంబర్ 1976 :

యువ మహిళా ఖైదీ లందరూ ఉద్రిక్తంగా ఉన్నారు. భీతిల్లిపోయారు. దేశాయ్ ఇంకా రానేలేదు. నేను ఫిర్యాదు చేసి రెండు రోజులైనా ఆయన రాలేదేమి? మళ్ళీ రాస్తాను.

10 సెప్టెంబర్ 1976 :

శ్రీ దేశాయ్‌గార్కి,

మీరు నిన్న మధ్యాహ్నం మా జైలు సందర్శించారని నాకు తెలియవచ్చింది. వచ్చినప్పుడు మీరు నన్నెందుకు కలుసుకోలేదో నాకు ఆశ్చర్యంగా ఉంది. విస్మయపడ్డాను... బహుశా మీరు జైలుకు వచ్చింది విచా

రణ జరపడానికేనని నా నమ్మకం. నేను పాత పద్ధతిలోనే ఆలోచిస్తున్నా నని నాకు తెలుసు. విచారణ లన్నవి వేర్వేరుగా నిర్వహిస్తారని భావించాను... చిత్రహింసలు పెట్టినవారి ఎదుటే, చిత్రహింసల పాలైన వారిని ప్రశ్నిస్తారని నే నెన్నడూ వినలేదు: బహుశా ఇవి కొత్తపద్ధతులుకావచ్చు. ఢిల్లీ అలవాట్లు కావచ్చు, ఇటీవల మీ శిక్షణలో అలవడిన కొత్త పద్ధతులు కావచ్చు... నిన్న మీరు జరిపినట్టు చెబుతున్న విచారణే నిజమైన విచారణ అయితే మీరు నిజంగానే గొప్ప నటులని చెప్పాలి. చిత్రనిర్మాత అయిన నా భర్తకు మీ పేరు సిఫారసు చేయవలసిందే. నిజానికి నిన్న జరిపిన విచారణ బూటకపు విచారణ. అసలు ఖైదీలను ఎవరికి వారిని విడివిడిగా పిలిచి ఎందుకు విచారించలేదు; అలా జరిగి ఉంటే వాళ్ల మనస్సులను ఆవరించిన భయాందోళనలు తొలగి ఉండేవి కదా? ముందు మీరు అసలు పరిస్థితి ఎలా ఉందో చూచిపోదామని వచ్చి ఉంటారు. కాని నిన్నటి విచారణ ఒక విచారణే కాదు... మీరు మంచి చేయగలరని చేస్తారనీ ఆశించవచ్చా...?ఖైదీలను దారుణంగా కొడుతున్నారని నేను ఫిర్యాదు చేశాను; వెంటనే విచారణ జరపాలని కోరాను. అదిన్నీ రెండు రోజుల తర్వాత జరగరాదనీ బూటకపు విచారణగా ఉండరాదనీ సూచించాను.

శుభాకాంక్షలతో

మనఃపూర్వకంగా

(శ్రీమతి) స్నేహలతారెడ్డి.

అనుబంధం-2

'బాగానే చూశావే'

ఎడిటర్‌గార్కి,

మీ పత్రికలో ఫిబ్రవరి 5వ తేదీన జయచంద్రన్ రాసిన లేఖ చూశాను. ఈ సందర్భంగా అందులో ప్రస్తావించిన అంశాల గురించి, స్నేహలతారెడ్డి ఇతర 'మీసా' ఖైదీలూ బెంగుళూరు సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు వారికి చేసిన ఏర్పాట్లు గురించీ, వారిపట్ల వైఖరి గురించీ నేను వివరిస్తాను.

శ్రీమతి స్నేహలతారెడ్డిని 1976 మే 7న డిటైన్ చేశారు. ఆమె బాల్యంనుంచే ఆస్తమారోగి. ఆమె డిటెన్షన్ ఆనంతరం 1976 మే 18 న విక్టోరియా ఆసుపత్రి డాక్టరు ఆమెను మొదటిసారిగా పరీక్షించారు ఆయన మందులు రాసిఇచ్చాడు. ఆదరిమిలా 1976 మే 20, 26 జూన్ 18 తేదీలలో అదే ఆస్పత్రికి చెందిన వైద్యనిపుణులు పరీక్షించి మందు లిచ్చారు. ఆమె కోర్కెప్రకారం 1976 అక్టోబర్ 8వ తేదీనుంచీ ఆమె కుటుంబ వైద్యుడే మందులూ మాకులూ వాడారు. అయన సూచించిన మందులను ప్రభుత్వం తెప్పించి ఇచ్చింది. 1976 డిశంబరు 14 నుంచీ ఆమె పెరోల్‌పైన ఉన్నారు జైలులో ఉన్నప్పుడామె 15×20 ఆడుగుల గదిలో ఉంటూండేవారు. ఆ గదిలోనే స్నానాల గదిఉంది, టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయి. అక్కడ ఉన్నన్నాళ్ళు ఆమె ఇంటి దగ్గరనుంచే ఆహారం తెప్పించుకునేవారు.ఇంటినుంచి వచ్చేవిగాక జైలులో అదనంగా పాలూ, రొట్టె, చక్కర, కోడి, కోడిగుడ్లనూ వైద్యాధికారులు

సూచించిన మేరకు జైలుఅధికారులు సమకూర్చి పెట్టారు. ఆసుపత్రిలో చికిత్సకుతోడు జైలువైద్యసిబ్బందీ, జిల్లాసర్జన్ ప్రతిరోజూ ఆమెకు వైద్యపరీక్షలు జరిపారు.

'మీసా' డిటెన్యూలకు నేరస్థఖైదీలకు వర్తించే జైలు నిబంధనలు వర్తించవు. రాజకీయ ఖైదీల డిటెన్షన్ నిబంధనలప్రకారం ఆహారం, బట్టలు ఇత్యాదుల విషయంలో ప్రత్యేక సౌకర్యాలు సమకూడుతుంటాయి. వాళ్ళు తమవంటకాలు తామేచేసుకోవచ్చు. కావాలనుకుంటే వారు ఇళ్లవద్దనుంచికూడా ఆహార పదార్థాలు తెప్పించుకోవచ్చు. కాని ఈ నిబంధనలు నేరస్థ ఖైదీలకు వర్తించవు. నేరస్థులచేత కాయకష్టం చేయిస్తారు.కాని డిటెన్యూలకు ఇది వర్తించదు. ఈ విషయాలు లేఖరాసిన పాఠకునికి తెలిసినట్టులేదు.

ఆ లేఖలో ఆరోపించినట్టు రాష్ట్రం (కర్ణాటక) లోని జైళ్లపరిస్థితులు అమానుషంగాలేవు. ప్రతీ జైలుకు అనధికార పర్యాటకులతో పర్యటన బోర్డుఉంది. జైలును సందర్శించి, జైలులోని ఖైదీలకు అధికారులు కల్పిస్తున్న సౌకర్యాల గురించీ, వారువ్యవహరిస్తున్న తీరుగురించీ పరిశీలిస్తూంటారు. అంతేగాదు రాష్ట్ర స్థాయిలో జైళ్ళ వ్యవహారాలపై ప్రభుత్వ సలహామండలికూడా ఒకటి ఉంటుంది. ఇటీవలనే ఈమండలి సమావేశమైంది: జైళ్ళ నిర్వాహణ విషయాల గురించి సూచనలు చేసింది. ఖైదీలు విడుదలైనతర్వాత ప్రభుత్వస్థాయిలో ప్రొబేషన్ డిపార్ట్‌మెంటువారి సహాయంతో వారికి పునరావాస ఏర్పాట్లు చేసేందుకు పెక్కు పథకాలు ఆమలులో ఉన్నాయి

సి. ఎస్. మల్లయ్య
ఇన్‌స్పెక్టర్ జనరల్–ప్రిజన్స్
బెంగుళూరు

[ఇండియన్ ఎక్స్‌ప్రెస్:
11 ఫిబ్రవరి 1977]

స్నేహలతపట్ల అధికారుల వైఖరి

ఎడిటర్ గారికి,

జైల్లోఇన్ స్పెక్టర్ జనరల్ శ్రీ మల్లయ్య స్వర్గీయ శ్రీమతి స్నేహలతారెడ్డిగురించి మీపత్రికలో రాసినలేఖను చూశాము. ఆలేఖపైన మా అభిప్రాయాలనుకూడా తెలుపదలచాం.

జైల్లోపరిస్థితుల గురించి శ్రీమతిరెడ్డి ఐ.జి.పి.కి లిఖితపూర్వకంగా పెక్కు ఉత్తరాలు రాశారనీ స్వయంగా విన్న వించారనీ మాకుతెలుసు. పైగా ఐ.జి.పి. గురించి మంచిగానే చెప్పారు, దయతోచప్పారు అయితే ఐ.జి.పి.కీ తెలవకుండా జైలుసిబ్బంది తమఇచ్చవచ్చినట్టు వ్యవహరిస్తూండేవారనీ, కేవలం చట్టాలు, నిబంధనలూ కాగితంపైన కల్పిస్తున్న సౌకర్యాలనూ, వాచా ఐ. జి. పి. అదేశాలనే నమ్మేటట్టయితే శ్రీమల్లయ్య చెప్పిన విషయాలు సరైనవిగానే కన్పించ వచ్చుననీ కూడా శ్రీమతిరెడ్డి రికార్డుచేశారు. కాని శ్రీమతిరెడ్డి విషయంలో, ఆమె సాటిఖై దీలవిషయంలో వాస్తవాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి.

శ్రీమతిరెడ్డికి అప్పు డప్పుడూ ఆస్తమా వస్తూండేమాట యథార్థమే కాని జైలుపరిస్థితులు ఆమె ఆస్తమాను రెట్టించి శాశ్వతంచేసి ప్రాణాంతకంగా మార్చాయి. ఆమె గదివైశాల్యం 15 × 20 అడుగులు ఉంటే ఉండవచ్చుగాక. కాని ఆ గదికి గాలిరాదు; పైగా అ సమీపానే కక్కసుదొడ్డి ఉన్నందువల్లా, పక్క పక్కలనే రాగి, బియ్యం చెరుగుతున్నందువల్ల వచ్చేదుగర వల్లా పరిసరాలు కలుషితం అయ్యాయి. శ్రీమతిరెడ్డిని 'సి' క్లాస్ ఖైదీలతో ఉంచారు. ఇది పైనుంచి వచ్చిన ఉత్తర్వుల వల్లనే కావచ్చు లేదా పట్టించుకోని జైలు అధికారుల మొండితనంవల్లాకావచ్చు.

తనను ఏడుగురు డాక్టర్లు వేర్వేరుగా పరీక్షించారని శ్రీమతి రెడ్డి రికార్డుచేశారు. బహుశా ఈపని ఆమెను విక్టోరియా ఆస్పత్రికి పలుసార్లు తీసుకు వెళ్లినప్పుడు జరిగి ఉండవచ్చు. కాని తననుఆస్పత్రిలో చేర్చాలని తాను పదే, పదే చేసుకున్న విజ్ఞప్తులనూ, జైల్‌డాక్టర్ సిఫారసునూ అధికారులు అంగీకరించలేదు. ఆస్తమా తీవరించుతున్నా, తీవ్రబాధను ఆమె అనుభవిస్తున్నా అధికారులు ఈవిజ్ఞప్తులను మన్నించనేలేదు. వైద్యుల బెడదను వదలించుకుందామన్న ఉద్దేశంతోగానీ, లేదా మరొక ఉన్మాదపు ఆలోచనవల్లగానీ ఇంజక్షన్ మందులూ, సిరంజీ ఆమె వద్దనే విడిచి పోయారు. అలా అయితే అవసరంవచ్చినప్పుడెల్లా ఆమే ఇంజక్షన్లు చేసు కుంటుంది లెమ్మని అలావదిలివేశారు. జూలైలో శ్రీమతిరెడ్డి చనిపోయే పరిస్థితి దాపురించింది. గుండెకాయ దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం స్వయంగా తానే శ్రీ మల్లయ్యకు ఆమె విన్నవించుకుంది. ఆమె కుటుంబ వైద్యుణ్ణి ఆమెను చూడ్డానికి అనుమతించారు. అయితే అలాంటి అవకాశం ఒక్కసారి మాత్రమే కల్పించారు. అదికూడా ఆమె దాదాపు అపస్మారకపు దశకు చేరుకున్న తరవాత సుమారు మూడుమాసాలకు గాని అనుమతించలేదు. అంతేగాదు, ముందు క్లినిక్‌వద్ద, తర్వాత జైల్ సందర్శించినపుడు అరగంటసేపూ ఏన్నో ప్రశ్నలతో వేధించిన తర్వాత గాని ఆ కుటుంబ వైద్యుణ్ణయినా అనుమతించలేదు.

ఆమెకు భోజనం ఇంటి వద్దనుంచి వచ్చినమాటనిజమే. కాని ఆమె డిటెన్షన్‌లో ఉన్ననాళ్లూ ఇలాగేసౌకర్యం ఉందనడం అబద్ధం. ఇలా ఇంటినుంచి ఆహారం తెప్పించు కునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఒకసారి ఆమె నిరాహారాదీక్ష కూడా పూనవలసి వచ్చింది. తనకు అధి కారులు ఇస్తున్న 'రేషన్లు' ఏలాంటివో ఆమె రికార్డుచేసింది. అయితే ఇవి

కల్పించడంలో ఆమెపట్ల అధికారులు కనబరచిన ప్రత్యేక దయఅంటూ ఏమీలేదు. ఎందువల్లనంటే అమె జబ్బుమనిషి. అలసిపోయిఉంది. ఆస్తమా బాధతోతీసుకోంటోంది. ఈపరిస్థితులలో తానుగా ఆమె వంటలూ వార్పులూ చేసుకోలేదు. ఐ.జి.పి. చెప్పినట్టు, రాజకీయ ఖైదీగా ప్రత్యేక సౌకర్యాలలో ఒకటిగా తనవంట తానేచేసుకొనేహక్కు ఆమెకు ఉండవచ్చు. కాని మానసికంగా డస్సిపోయి ఆందోళనా తరంగాలమధ్య జీవిస్తున్న ఆమె, క్షీణించిపోయిన ఆరోగ్యంతో ఉన్నఆమె ఈ పనులన్నీ చేసుకోగలుగుతుందని ఆశించడం మానవత్వమా? జైలు సూపరింటెండెంట్ గురించి తాను ఫిర్యాదుచేసినతర్వాత శ్రీమతిరెడ్డికి తన కుటుంబసభ్యులను కలుసుకునే అవకాశాన్నికూడా నిరాకరించిన విషయం శ్రీ మల్లయ్యకు (ఐ.జి.) తెలుసా?

రివరెండ్ కె.ఓ. అబ్రహాం

పి. లంకేష్

(ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : ఫిబ్రవరి 25 1977)

అనుబంధం-3

స్నేహలతా రెడ్డి : ఒక ప్రశంస

రచన: యు. ఆర్. అనంతమూర్తి

నలభై నాలుగేళ్ళకే స్నేహలతకు నూరేండ్లు నిండాయంటే నమ్మ లేకుండా ఉన్నాను. ఆమె ప్రజ్ఞా ప్రాభవాలను ప్రశంసించే అసం ఖ్యాకుల స్మృతిపథంలో ఆమెది చెరిగిపోనిముద్ర, చెరపరానిస్థానం. ఆమెను మెచ్చుకొనే ఈ అసంఖ్యాకులలో అన్నిరంగాలకు చెందినవారు ఉన్నారు: సోషలిస్టు నాయకులు, మేధావులూ దేశపదేశాలకుచెందిన కళాకారులూ, రచయితలూ, అన్నింటికీమించి ఈ జీవితానికి ఒక లక్ష్యాన్ని అర్థాన్ని తెలుసుకో గోరుతున్న జిజ్ఞాసా పరులైన పెక్కుమంది యువకులూ ఉన్నారు. వారందరినీ మీరెప్పుడయినాసరే నిరాడంబరంగా ఉండే కళాకాం తులీనే ఆ స్నేహలత డాయింగ్ రూమ్‌లో చూడవచ్చు! కళ్ళల్లో వర్చస్సు, మాటల్లో కరకుదనం - ఎన్నడూ అన్యాయాన్ని అసభ్యతనూ సహించని వ్యక్తిత్వం మూర్తీభవించిన మహిళ. అదేనిజంకాకపోతే తన పైన ఏ అభియోగాలూ లేకుండానే ఆమె నిర్బంధం పాలై ఉండేది కాదు. ఆమె ఆరోగ్యమే అంతంతమాత్రం. ఇక ఎనిమిది మాసాలపాటు జైలులో ఒంటికొట్టో నిర్బంధించారు. ఇలా ఆమె ఎందుకుబాధలు అనుభవించ వలసి వచ్చిందో తెలిసిన మాబోటివాళ్లదృష్టిలో - స్నేహలత మనకాలపు అమరజీవులలో ఒకరుగానిలిచి పోతుంది. ఆమె తనఆదర్శవంతమైన జీవన విధానంద్వారా, ప్రాణత్యాగం ద్వారా - పాప భీతితో జీవితాలు వెళ్ళ మార్చుకుంటున్న మనబోటివాళ్లకు, దుస్తరమైన, దుర్భరమైన రాక్షసాలను చూసీ చూడనట్టు పట్టించుకోని మనలాంటివాళ్లకు విముక్తి ప్రసాదించింది.

నేనావిడను ఆఖరిసారిగా కలిసింది 1976 డిశంబర్ 25న. అప్పుడామె పెరోల్‌పైఉంది. పెరోల్‌పై వచ్చినందుకే ఆమె సిగ్గుపడింది.

కాని ఆమె పెరోల్ కోసం అహోరాత్రాలు కృషిచేసిన వారందరికీ జైలులో ఆమె ఏకాంతవాసంలో గడిపిన ఆ భయానక పరిస్థితులూ ఆమెపడిన మానసిక ఆందోళనా తెలుసు; 'ఆస్తమా' దగ్గుతెరల విషమ చక్రంలో ఆమె (జైలులో) కునారిల్లుతూ గడిపిన దీర్ఘరాత్రులు ఎలాంటివో వారికి తెలుసు. అయినా, ఆమెను బాధించింది తన అవస్థకాదు, తనువిడిచి వచ్చిన మహిళా నేరస్థ ఖైదీల, ముఖ్యంగా వేశ్యా ఖైదీల దుస్తర దుర్భర పరిస్థితులు మాత్రమే. వారికామె ఆట పాటలునేర్పింది. వాళ్ల పరిస్థితుల గురించి జైలుఆధికారులకు నివేదించింది. తన ఆరోగ్యం గురించి ప్రశ్నించడానికే నాకు ఆమె అవకాశం ఇవ్వలేదు. పైపెచ్చు జైలులో ఉన్న ఆ నిర్భాగ్యపు మహిళల గురించి ఏంచేద్దామో ఆలోచించమని నన్నుకోరింది.

స్నేహలతది స్వతహాగా అందమైన సుందర రూపం. కాని జైలులో అనుభవించిన ఆ దారుణ అమానుషబాధల మూలంగా ఆమె మారురూపు తొడిగింది ... అప్పుడామెనుచూసి నన్ను నేను నమ్మలేక పోయాను. రూపుచెడిన ఆమె ముఖంచూస్తూ ఆలా కళ్లప్పగించి కూర్చున్నాను.

ఇంతకూ స్నేహలత చావుకు కారణం ఏమిటి? స్త్రీ ఖైదీలు పురుష ఖైదీలతో కలిసి ఉండరాదని నిషేధిస్తున్న దగుల్బాజీ చట్టమా? ఆమె గదికి ఎంతో దూరంగా కూడా కాదు, అవతలగా ఆ పక్క పక్క గదులలోనే తన లాగానే 'మీసా' కింద డిటెన్షన్‌లో ఉన్న తన సహచర రాజకీయ మిత్రులూ, మేధావులూ కొందరు ఉన్నారు. అయినా వారితో కలిసి ఉండడానికి ఆమెకు వీలులేక పోయింది. పోని ఆమె చావుకు- అనూహ్యమైన ఆకస్మికమైన ఆస్తమా దగ్గు తెరల వల్లా, సత్వర సహాయం ఆమెకు అందక పోవడం వల్లా ఆమెలో కల్గిన భీతావహ స్థితి, ఆందోళనా కారణమా? లేదా, సాటి స్త్రీ ఖైదీల దుర్భర పరిస్థితులను కళ్ళారా చూసినందున ఆమె సుతి మెత్తని మనస్సు గాయపడినందున ఆమె అకాల మృత్యువాత పడ్డారా? మన దేశంలో పురుషులు ప్రదర్శించే రాక్షసత్వంగురించి,

ఎంత రాక్షసాన్ని చూసినా కిమిన్నాస్తిగా పట్టించుకోకుండా ఉండే మన స్తత్వం గురించీ ఆమె ఎప్పుడూ ఆందోళన పడుతూ ఉండేవారు. ఈ దారుణ మానసిక ప్రవృత్తి కథా వస్తువుగా స్నేహలత మన మనస్సులను కుదిపివేసే ఒక నాటకం కూడా రాశారు. దాని పేరు "సీత".

మళ్ళీ ఆమెను నేను చూసేటప్పటికి ఆమె పరిస్థితి – విచిత్రంగా తయారైంది. కాని ఆమె ముఖంలో తిరిగి ఆ సుందర స్వరూప, ప్రశాంతతా కనిపించాయి. ఆమె గుండెను కకావికలు చేసిన కల్లోల తరంగాలు తుదకు ఆమెను మృత్యు సన్నిధికి చేర్చాయి. ఆ సమయంలో పెక్కు మంది ఆమె స్నేహితులు - సోషలిస్టులు, కళాకారులు, రచయితలు, యువకులు, కార్మికులు, కార్మిక నాయకులు, కావలసిన స్నేహితులూ అంతా అక్కడే ఉన్నారు. ఆమెకు ఒక ధ్యేయం ఉండేది - సోషలిస్టు రాజకీయ వేత్తలనూ, కళాకారులనూ ఒక్క వేదికపైన సమీకరించాలని ఆమె ఇంటికి వెళ్ళినవా రెవరూ భోజనం చేయకుండా, కనీసం కప్పు టీ అయినా పుచ్చుకోకుండా వెళ్ళేవారు కారు. చివరికి ఆమె చనిపోయిన రోజున కూడా స్నేహలత భర్త పతాభితో కలిసే మేము బోజనంచేశాం ఆలా చేసి తీరాలనీ, అది ఆమె కోర్క్ కూడాననీ ఆయన బలవంతం చేశాడు.

స్నేహలత బహుముఖ ప్రజ్ఞాశాలి. ఇండియా, స్పెయిన్‌లలో శిక్షణ పొందిన నాట్యాచారిణి. "సంస్కార" నవలా రచయితగా నేను ఆ నవల ఆధారంగా పతాభి దర్శకత్వంలో నిర్మాణంలో వెలుగు చూసిన "సంస్కార" చిత్రంలో నాయకిగా స్నేహలత పోషించిన పాత్రను ఎన్నటికీ మరవలేను గాక మరవలేను. ఈ చిత్రం కన్నడ సినీ జగత్తులోనే సరికొత్త కెరటాలు సృష్టించింది. స్నేహలత, సుప్రసిద్ధ తెలుగు కవీ తన భర్తా అయిన పతాభితో కలిసి ఈ చిత్రానికి రూపకల్పనచేశారు. ఈ చిత్రాన్ని ప్రభుత్వం నిషేధిస్తే నిషేధం తొలగించాలని పోరాడారు; విజయం సాధించారు. అలా సెన్సార్ అడకత్తెరకు గురైన ఈ చిత్రమే చివరకు అత్యున్నత బహుమతి-రాష్ట్రపతి ఆవార్డును పొందింది; అంతర్జాతీయంగానూ పెక్కు అవార్డులు వచ్చాయి.

స్నేహలత మద్రాసులోని థియేటర్ ఉద్యమనాయకికూడా. ఆమె కుటుంబం బెంగుళూరులో స్థిరపడిన తర్వాత కళా, రాజకీయ కార్యా కలాపాలకు ఆమె ఆదరణ కేంద్రం అయింది. ఆమెచేసే ప్రతిపనిలోనూ ఆది తాను దర్శకత్వం వహించిన నాటకం కానివ్వండి లేదా తాను నటిం చిన పాత్ర కానివ్వండి లేదా తానే అలంకరించిన గది కానివ్వండి, కలుపు గోలుగా నిర్వహించే విందులూ గోష్ఠులూ కానివ్వండి ఎందులోనైనా ఆమె క్రియాశీలం, భావుకతా కొట్టొచ్చినట్టు కన్పిస్తాయి తనతో విభేదించే వారినైనా వాళ్లను నొప్పించ కుండానే, ఆరమరికలు లేకుండా నిశితంగానే తన అభిప్రాయాలను కుండ బద్దలు కొట్టినట్టు వ్యక్తంచేసే మహిళామణి స్నేహలత. అంత బోళామనిషి దయారసానికీ, ప్రేమకూ ఆమె నిత్య జీవనమే అద్దం. కళారంగంలో, రాజకీయాలలో తారసిల్లే సమస్యలపట్ల ఎంత శ్రద్ధగా ఉండేదో యువకుల సమస్యల పట్లకూడా అంత శ్రద్ధ తోనూ ఓపికతో వ్యవహరించేది స్నేహ.

స్నేహలత డాక్టర్ రామ్ మనోహర లోహియాకు విశ్వాసమైన స్నేహితురాలు. మనదేశపు మహా మేధావులలో నాయకుల్లో ఒకరు లోహియా. తమ ఆశయాల కోసం ప్రాణత్యాగం చేయగల ఆను యాయులు కొంత మందైనా ఉన్న కొలది మంది భారత నాయకులలో ఈయన ఒకరు. అవును – లోహియా ఆదర్శాలకు చేరువగావచ్చి, ఆశయ సాధనలో అశువులు బాసిన అమృతమూర్తి స్నేహలత. ఆమె కూతురు నందన కూడా చక్కని మనిషి, కళాకారిణి; కొడుకు కోణార్క్ గొప్ప సంగీత విద్వాంసుడు కాగల్గినవ్యక్తి; భర్త పతాభివంటి ప్రశాంత చిత్తంగల రుషితుల్యుణ్ణి నేనింతవరకూ చూడలేదు.

(ఇండియన్ ఎక్స్‌ప్రెస్, 1977
ఫిబ్రవరి 12)

★

BLANK PAGE



"వాడు నన్ను దారుణంగా.....
నా మనోమందిరంలో చీకటిరాత్రులు...
చాబలానీ (జైలు సూపరింటెండెంట్)
పచ్చి మానవద్వేషి. పిరికివాడుకూడా.
పుండాకోరు, ఉన్మాదీ. ఇలాంటి వాడిని
నే నెన్నడూ చూడలేదు. ఒరేనన్నిలా
వేధిస్తున్నావు, ఏం సాధిస్తావు నువ్వు?
నీ ప్రతిష్ఠే మంటకలిసిపోతుంది. సిగ్గు
లేదూ? సిగ్గుపడాలి... నీ అరాచకాల
వల్ల నా శరీరం బాధపడవచ్చు. కాని
నా మనోనిబ్బరాన్ని, మానవుని మనో
నిబ్బరాన్ని మాత్రం ఎంతో కాలం
అణచ జూడడం అసాధ్యం.....
అసాధ్యం....."

— స్నేహలతారెడ్డి.